# కరదీపిక

## అభివృద్ధి సంబంధిత తొలగింపులు, విస్థాపన పై ఐక్య రాజ్య సమితి ప్రాథమిక సూత్రాలు, మార్గదర్శకాలు

హౌసింగ్ అండ్ ల్యాండ్ రైట్స్ నెట్‌వర్క్
యూత్ ఫర్ యూనిటీ అండ్ వాలంటరీ ఏక్షన్

Youth for Unity and Voluntary Action (YUVA) and Housing and Land Rights Network (HLRN) have initiated a campaign to bring together the expertise and experience of the respective organizations in order to promote wider dissemination of the new UN *Basic Principles and Guidelines on Development-based Evictions and Displacement* among decision makers, peoples' movements, civil society groups, and other relevant institutions, with the objective of encouraging use, adoption and implementation of the Guidelines by the concerned local, state and central governments as well as other involved non-state actors.

The Campaign intends to promote awareness on the Guidelines through community interventions, public programmes, interactive sessions, consultations and dissemination of literature.

YUVA, HLRN and CHATRI seek support and participation from other like minded peoples' movements and civil society organizations to spread awareness on and advocate towards the adoption of the Guidelines.

*For more information on the Campaign, contact:*

**Housing and Land Rights Network**
A-1 Nizamuddin East, Lower Ground Floor,
New Delhi -11 0 013
Phone/ Fax: +91 (0) 11 24358492,24359583
E-mail: hic-sarp@hic-sarp.org

**Youth for Unity and Voluntary Action**
Sector 7, Plot No. 23, Kharghar, Navi Mumbai - 410 210
Phone: + 91 (0) 22 27740990/80/70/60.
Fax: + 91 (0) 22 27740970
E-mail: yuvacentre@yuvaindia.org

**Campaign For Housing and Tenurial Rights (CHATRI)**
**నివాసహక్కుల ప్రచార పరిరక్షణ సంస్థ (ఛత్రి)**
H.No.4-6-509, Esamia Bazar,
Koti, Hyderabad - 500 027.
Phone : + 91 (0) 40 - 24748018
Email: Chatrihydr@gmail. com,
Chatri_hydr@yahoo.co.in

# అభివృద్ధి సంబంధిత తొలగింపులు, విస్థాపన పై
# ఐక్యరాజ్య సమితి
# ప్రాథమిక సూత్రాలు, మార్గదర్శకాలు

## కరదీపిక

A HANDBOOK ON

# UN Basic Principles and Guidelines on Development-based Evictions and Displacement

Housing and Land Roghts Network

Youth for Unity and Voluntary Action

Campaign for Housing and Tenurial Rights

**A HANDBOOK ON**
**UN Basic Principles and Guidelines on**
**Development-based Evictions and Displacement**

Publication: **May 2009**

Translation & Printing facilitation by:
**Campaign for Housing and Tenurial Rights (CHATRI)**

Copies: **1500**

Suggested Contribution Rs.10/-

*Printed at:*

**Vipla Computer Services**
(Designers & Multicolour Offset Printers)
Nallakunta, Hyderabad - 500 044
Ph. 27676910, 27677078, 27654003
E-mail: viplavision@gmail.com

# విషయ సూచిక

పరిచయం ............................................ 7

సారాంశం ............................................ 19

పూర్తి పాఠం ........................................ 27

# పరిచయం

## సరియైన ఆవాసహక్కు ఒక మానవ హక్కు

ప్రపంచంలో అత్యధిక జనాభా ఏదోవిధమైన ఆవాసంలో (గృహం, ఇల్లు) నివసిస్తున్నప్పటికీ, ప్రపంచ జనాభాలో సగం మందికి సరియైన ఆవాసం ఉందని చెప్పుకోవడానికి సరిపడ సౌకర్యాలు లేవు. ఆవాసం అంటే నాలుగు గోడలు, పైకప్పు కలిగిన భౌతిక నిర్మాణం మాత్రమే కాదని అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం లోనూ, దాని వ్యాఖ్యానంలోనూ అంగీకరించిన వాస్తవం. సురక్షితంగా నివసించడానికి కావలసిన వివిధ భౌతిక, అభౌతిక అంశాల సమాహారం ఆవాసం అంటే. సముచిత ఆవాసం అనేది కేవలం ఒక వాంఛనీయ లక్ష్యం మాత్రమే కాదు. ఆది మానవులందరి మౌలిక మానవ హక్కు. సముచిత జీవన ప్రమాణాల మానవహక్కులో సముచిత ఆవాసం హక్కును అంతర్భాగంగా 1948లో సార్వత్రిక మానవహక్కుల ప్రకటన (Universal Declaration of Human Rihts) గుర్తించింది.

ఆర్టికల్ 25(1)లో సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన ఈ విధంగా చెప్పింది: "ప్రతి మనిషికి తాను, తన కుటుంబం ఆరోగ్యంగా, సుఖంగా ఉండడానికి అవసరమైన ఆహారం, దుస్తులు, ఆవాసం, వైద్య సదుపాయాలు, సాంఘికసేవలు వంటి సౌకర్యాలతో కూడిన జీవన ప్రమాణాలు పొందే హక్కుంది. అలాగే తాను నియంత్రించ లేని పరిస్థితుల్లో నిరుద్యోగం, అనారోగ్యం, వైకల్యం, వైధవ్యం, వార్ధక్యం వంటి జీవనోపాధి కోల్పోయే స్థితి నుండి భద్రత పొందే హక్కు ఉంటుంది." యుడి ఎచ్ ఆర్‌లో పొందుపరచిన సూత్రాల ఆధారంగా 1966లో వెలువడిన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల అంతర్జాతీయ ఒడంబడిక (International Covenant on Economic, Social and Cultural Rights-ICESR) సముచిత ఆవాస హక్కును మరింత విపులీకరించి, దాని ప్రాముఖ్యతను పునరుద్ఘాటించింది. ఈ ఒడంబడిక ఆర్టికల్ 11. 1లో ఇలా ప్రకటించింది: "ఈ ఒడంబడికకు కట్టుబడ్డ రాజ్యాలు చాలినంత ఆహారం, దుస్తులు, ఆవాసం వంటి సౌకర్యాలతో కూడిన సముచిత జీవన ప్రమాణాన్ని తనకు, తన కుటుంబానికి పొందే హక్కును, జీవన స్థితిగతులను నిరంతరం మెరుగుపరచుకునే హక్కును ప్రతి మనిషి కలిగినట్లుగా గుర్తిస్తాయి."

సముచిత ఆవాసంపై ఐరాస ప్రత్యేక నివేదకులు సముచిత ఆవాస మానవ హక్కును ఈ విధంగా నిర్వచించారు: "ప్రశాంతంగా, గౌరవప్రదంగా బ్రతకడానికి తగిన సురక్షితమైన ఇల్లు, పొరుగు సంపాదించుకుని జీవించడానికి ప్రతి స్త్రీ, పురుషుడు, యువత, బాలుడు, బాలిక కలిగివున్న హక్కు."

భూమి హక్కులాగానే సముచిత ఆవాస మానవహక్కు కూడా గౌరవప్రదంగా జీవించే హక్కును సాధించుకోవడలో అంతర్భాగం. అందువల్ల భూమి హక్కును కూడా మానవ హక్కుగా గుర్తించడం ముఖ్యం. భూమి హక్కుకు సముచిత ఆవాస హక్కుతో విడదీయరాని సంబంధం ఉండడమేగాక, దానికి ఇతర మానవహక్కులైన ఆహారం, పని, ఆరోగ్యం, ఆవాస, వ్యక్తిగత భద్రత హక్కులతోనూ సంబంధముంటుంది.

సముచిత ఆవాస మానవహక్కు పూచీ, సంరక్షణలను నిర్దేశించే అనేక అంతర్జాతీయ మానవ హక్కుల అధికార పత్రాలను ఇండియా ఆమోదించినప్పటికీ, అత్యధిక శాతం పట్టణ, గ్రామీణప్రాంత భారతీయులకు ఈ మౌలిక మానవహక్కు ఇంకా సుదూర స్వప్నమే.

2001 జనాభా లెక్కలప్రకారం ఇండియాలో పట్టణాల్లో నివసించే వారు 28.6 కోట్లమంది కాగా ఇందులో 23.1 శాతం మంది మురికి వాడల్లో నివసిస్తున్నారు. ఈ ప్రాథమిక సర్వేలో 607 నగరాలను మాత్రమే పరిగణించిన కారణంగా, ఈ జనాభా వాస్తవంగా మరింత ఎక్కువ వుండే అవకాశముంది. మహా నగరాల్లో అత్యధిక జనాభా మురికి వాడల్లోనే నివసిస్తుంది. పౌరసమాజపు అంచానల ప్రకారం, ముంబాయి జనాభాలో 60 శాతం, ఢిల్లీ జనాభాలో 50 శాతం మురికి వాడల్లోనే నివసిస్తున్నారు. చాలీచాలని ఇళ్ళల్లో నివసిస్తున్న వారిని కూడా పరిగణనలోనికి తీసుకుంటే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. ఈ దేశపు పట్టణ జనాభాలో అత్యధిక శాతం ప్రజలకు సముచిత ఆవాసం, మౌలిక వసతులు ఏ కొద్దిపాటో లేక పూర్తిగానో అందుబాటులో లేవని దీనివల్ల అర్థమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆవాస, నివాస పరిస్థితులు ఇంకా ఘోరంగా ఉన్నాయి.

పదవ పంచవర్ష ప్రణాళిక చివరికి పట్టణ ప్రాంతాల్లో నివాస గృహాల కొరత 2 కోట్ల 47 లక్షల గృహాలుకాగా, పదకొండో పంచవర్ష ప్రణాళిక కాలానికి (2007-2012) పూరించాల్సిన గృహాల కొరత 2 కోట్ల 65 లక్షల 30 వేలుగా అంచనా? దీనికి తోడు ఇంకో వాస్తవమేమంటే నివాస గృహాల కొరతలో 99 శాతం ఆర్థికంగా బలహీన వర్గాలు

(EWS), అల్పాదాయ వర్గాల (LIG)కు సంబంధించినదే. గ్రామీణ ప్రాంతాల్లో నివాసగృహాల కొరత 2007–2012 కాలానికి మొత్తం 4 కోట్ల 74 లక్షల 30వేలుగా అంచనా. ఇందులో దారిద్ర్యరేఖకు దిగువున (BPL) వున్న కుటుంబాలకు చెందిన కొరతే 90 శాతంగా ఉంది.

## భారత రాజ్యాంగంలో సముచిత ఆవాస మానవ హక్కు పరిరక్షణ

స్వేచ్ఛ, సౌభ్రాత్రం, సమానత్వం, న్యాయం అనే సూత్రాల ప్రాతిపదికపై బారత రాజ్యాంగాన్ని రూపొందించారు. ఆవాస హక్కును ప్రాథమికహక్కుగా ఎక్కడా పేర్కొన పోయినప్పటికీ, రాజ్యాంగంలో పొందుపరచిన ఇతర ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల్లో ఇది అంతర్గతంగా ఇమిడివుంది.

భారతరాజ్యాంగంలో ఆర్టికల్ 21లో పొందుపరచిన జీవించే హక్కునుండే సముచిత ఆవాస హక్కును ప్రాథమిక మానవ హక్కుగా గుర్తించాలని భారత సుప్రీంకోర్టు పేర్కొన్నది. (ఆర్టికల్ 21 ప్రకారం "చట్టప్రకారం తప్ప ఏ వ్యక్తి ప్రాణాన్నీ, వ్యక్తిగత స్వేచ్ఛనూ హరించరాదు".) ఆవాసహక్కుకు, ఆర్టికల్ 21 ద్వారా సంక్రమించిన జీవించే హక్కుకు మధ్య సంబంధాన్ని అనేక ముఖ్యమైన కోర్టు తీర్పులు ధ్రువీకరించాయి.

భారత రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- చట్టం ముందు సమానత్వం – ఆర్టికల్ 14;
- మతం, జాతి, కులం, లింగం, పుట్టిన ప్రదేశం ప్రాతిపదికగా వివక్ష చూపరాదు – ఆర్టికల్ 15 (1);
- సంరక్షణా వివక్ష సూత్రం ప్రాతిపదికగా మహిళలకు, బాలలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి – ఆర్టికల్ 15(3);
- రాజ్య యంత్రాంగంలో ఉద్యోగాలు, నియామకాల్లో సమానావకాశాలు – ఆర్టికల్ 16;
- భారత భూభాగంలో స్వేచ్ఛగా సంచరించే స్వేచ్ఛ – ఆర్టికల్ 19(1)(డి);
- భారత భూభాగంలో ఎక్కడైనా నివసించే, స్థిరపడే స్వేచ్ఛ – అర్టికల్ 19(1)(ఇ);

- ఏ వృత్తినైనా అవలంబించడానికి, ఏ వృత్తి వాణిజ్య, వ్యాపారాలనైనా సాగించడానికీ పౌరులందరికీ ఉండే హక్కు – ఆర్టికల్ 19(1) (జి);
- జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛా హక్కు – ఆర్టికల్ 21.

ఈ హక్కులన్నీ సముచిత ఆవాసం, భూమికి సంబంధించిన మానవ హక్కుల పరిరక్షణ, పూచీలతో ముడిపడి ఉన్నాయి.

## అంతర్జాతీయ చట్టంలో సముచిత ఆవాస మానవ హక్కు పరిరక్షణ

అంతర్జాతీయంగా చట్టబద్ధమైన అనేక మానవహక్కుల అధికార పత్రాల్లో సముచిత ఆవాస మానవహక్కు సాధన దిశగా రాజ్యాలు చర్యలు చేపట్టవలసిన బాధ్యత ఉన్నదని నిర్దేశించారు. సార్వత్రిక మానవహక్కుల ప్రకటన (Universal Declaration of Human Rihts) ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక (ఆర్టికల్ 11.1), బాలల హక్కులపై ఒప్పందం (ఆర్టికల్ 27.3), మహిళల పట్ల అన్ని రూపాల వివక్షల నిర్మూలన ఒప్పందంలో వివక్షకు వ్యతిరేకంగా ఆర్టికల్ 14.2 (ఎచ్)లో పొందుపరచిన అంశాలు, అన్ని రూపాల్లో జాతి వివక్ష నిర్మూలనపై అంతర్జాతీయ ఒప్పందంలో ఆర్టికల్ 5(ఇ) – ఈ అంతర్జాతీయ అధికార పత్రాల్లో కొన్ని.

ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్యులపై అంతర్జాతీయ ఒడంబడికలోని ఆర్టికల్ 11.1లో సముచిత ఆవాస హక్కు పొందు పరిచారు. ఆర్థిక, సామాజిక, సాంస్కృతి హక్కులపై కమిటీ (CESCR) ఈ హక్కు పరిధిని జనరల్ కామెంట్ 4లో నిర్వచించింది. ఒక ఆవాసం సముచితం కావాలంటే కనీసం ఈ క్రింది 7 ముఖ్య లక్షణాలుండాలి:

- నివాస కాలానికి సంబంధించి చట్టపరమైన భద్రత
- సేవలు అందుబాటులో ఉండడం.
- భరించగలిగే స్తోమతు
- అందుబాటులో ఉండడం.
- నివాసయోగ్యత
- స్థానం
- సాంస్కృతిక సంతృప్తి

పౌర సమాజ సంస్థలు, ఐరాస ప్రత్యేక నివేదకులు సముచిత ఆవాసానికుండవలసిన ఈ లక్షణాలను మరింత విస్తృత పరిచి ఈ అదనపు లక్షణాలను చేర్చారు. భౌతిక భద్రత; భాగస్వామ్యం మరియు సమాచారం; భూమి, నీరు, ఇతర ప్రాకృతిక వనరులు అందుబాటులో ఉండడం; అస్వాధీనత, నష్టం, వినాశనం నుండి స్వేచ్ఛ; పునరావాసం, పూర్వస్థితీకరణం, నష్టపరిహారం, శరణార్థులను వెనక్కి పంపకపోవడం; పరిష్కార మార్గాలు అందుబాటులో ఉండడం; విద్య, సశక్తీకరణ; స్త్రీలపై హింసనుండి స్వేచ్ఛ.

## నిర్బంధ తొలగింపులు సముచిత ఆవాస, భూ మానవ హక్కులను ఉల్లంఘిస్తాయి

CESCR 1997లో ఆమోదించిన జనరల్ కామెంట్ 7 నిర్బంధ తొలగింపును ఈ విధంగా నిర్వచిస్తుంది: "సరైన చట్టపరమైన, ఇతర భద్రతలకు అవకాశంలేని, అందుబాటులో లేని ఆవాసాలు, భూమిని అనుభవిస్తున్న వ్యక్తులు, కుటుంబాలు, సమూహాలను వారి ఇష్టానికి వ్యతిరేకంగా శాశ్వతంగా గానీ, తాత్కాలికంగా గానీ తొలగించడం".

పైగా ఈ నిర్బంధ తొలగింపులు సముచిత ఆవాస మానవ హక్కుకు స్పష్టమైన ఉల్లంఘనలనీ, నిర్వాసిత (homelessness)కు దోహదపడే అంశమనీ ఈ జనరల్ కామెంట్ నొక్కి చెప్పింది. ఇదే విషయాన్ని ఐరాస మానవ హక్కుల కమీషన్ తీర్మానాలు 1993/77, 2004/28 ఉద్ఘాటించాయి.

ఇంకా, "సరైన భద్రతా చర్యలు లేకుండా ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు చేపట్టే నిర్బంధ తొలగింపులను నిరోధించడానికి, అవసరమైతే వారిని శిక్షించడానికి చట్టపరమైన, ఇతర ఏర్పాట్లు ఉండేలా చూడాల"ని CESCR జనరల్ కామెంట్ 7రాజ్యాలను ప్రోత్సహిస్తోంది. అయితే, గత కొన్నేళ్ళుగా ప్రపంచ వ్యాప్తంగా నిర్బంధ తొలగింపులు మునుపెన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. భారీ మౌలిక సదుపాయాలు, పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఆనకట్టలు, గనులు, ఓడరేవుల వంటి కుహనా అభివృద్ధి ప్రాజెక్టులు, పట్టణ ప్రాంత నవీకరణ, విస్తరణ, నగర "సుందరీకరణ", క్రీడా కార్యక్రమాలు, సాగుభూమిని కూడా హస్తగతం చేసుకునే పారిశ్రామిక అభివృద్ధి వంటి అనేక అంశాలు వ్యక్తులను, సమూహాలను వారి ఆవాసాలనుండి, ఆవాస ప్రాంతాలనుండి తొలగించేందుకు దోహదపడుతున్నాయి.

సరైన పునరావాస చర్యలు లోపించడం వల్ల, ఈ ప్రక్రియ వల్ల నిలువనీడ లేకపోవడం, జీవనోపాధులు నష్టపోవడం మరింత పెరిగిపోయింది.

అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన వ్యక్తిభద్రత, ఆవాసభద్రత వంటి అనేక మానవ హక్కులకు కూడా ఈ నిర్బంధ తొలగింపులు ఉల్లంఘిస్తాయి. హింసతో కూడుకున్న సందర్భాల్లోనూ, క్రమబద్ధంగా జరగనప్పుడూ, అవి ఆరోగ్యం, ఆహారం, నీరు, జీవనోపాధి, విద్య, క్రూరమైన, అమానుషమైన, కించపరచే ప్రవర్తన నుండి స్వేచ్ఛ, గమనస్వేచ్ఛ వంటి ఇతర మానవ హక్కులను కూడా ఉల్లంఘిస్తాయి.

నిర్బంధ తొలగింపులను అమలు చేసే అధికారులు అంతర్జాతీయ చట్టం సముచిత ఆవాస మానవ హక్కులో భాగంగా గుర్తించిన ఈ క్రింది అంశాలను ఉల్లంఘిస్తారు: నివాస గడువు, భద్రత హక్కు, నిర్బంధ తొలగింపుల నుండి స్వేచ్ఛ, ప్రజా సరుకులు, సేవల సౌలభ్యం, వాటినుండి లబ్ధి, సమాచారం, సామర్థ్యం సామర్థ్య కల్పన, భాగస్వామ్యా భావ ప్రకటన, ఉల్లంఘనల సందర్భంలో పునరావాస, నష్ట పరిహార హక్కులు, భౌతిక భద్రత, గోప్యత. నిర్బంధ తొలగింపుల ఫలితంగా తరచుగా ప్రజలు నిరాశ్రయులై, దైన్యస్థితిలో మిగులుతారు. జీవనోపాధి ఉండదు. చట్టపరమైన, వేరే ఏ విధమైన పరిష్కారాలూ వారికి అందుబాటులో ఉండవు. నిర్బంధ తొలగింపులకు గురైన ప్రజలు భౌతికంగా, మానసికంగా కృంగిపోతారు. స్త్రీలు, బాలలు, అప్పటికే తీవ్రదారిద్ర్యంలో ఉన్నవారు, ఆదివాసులు, అల్ప సంఖ్యాక వర్గాలు, ఇతర బలహీన వర్గాల ప్రజలను ఇవి మరింతగా బాధిస్తాయి.

నిర్బంధ తొలగింపులను ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే, అది కూడా అంతర్జాతీయ మానవ హక్కుల చట్టానికి లోబడి అమలు చేయాలి.

## అభివృద్ధి సంబంధిత తొలగింపులు, విస్థాపన* పై ఐ.రా.స. ప్రాథమిక సూత్రాలు, మార్గదర్శకాలు

సముచిత ఆవాసాలపై ఐరాస ప్రత్యేక నివేదనలో, జర్మన్ ఫెడరల్ ఫారిన్ ఆఫీస్, జర్మన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ రైట్స్ సంయుక్తంగా జూన్ 2005లో నిర్బంధ

** నివసిస్తున్న ఇంటినుండి, ఆధారపడ్డ భూమినుండి తొలగించడం.*

తొలగింపుల పై ఒక అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను బెర్లిన్‌లో నిర్వహించారు. నిర్బంధ తొలగింపుల సమస్యకు సంబంధించి విధానాలు, శాసనాలు రూపొందించడంలో రాజ్యాలకు, అంతర్జాతీయ సమూహానికి సహకరించేలా మార్గదర్శకాలు ఏర్పరచడం దీని ఉద్దేశ్యం. అభివృద్ధి సంబంధిత తొలగింపులు, విస్థాపన పై ప్రాథమిక సూత్రాలు, మార్గదర్శకాలు" (ఇకపై "మార్గదర్శకాలు") ఈ వర్క్‌షాప్‌లోనూ, తదుపరి చర్చల్లోనూ రూపొందాయి. ఈ మార్గదర్శకాలను సముచిత ఆవాసాలపై ప్రత్యేక నివేదికలు. హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్‌కు జూన్ 2007లో సమర్పించగా, ఆ కౌన్సిల్ వీటిని డిసెంబర్ 2007లో లాంఛనంగా గుర్తించింది.

## మార్గదర్శకాలలో ముఖ్యాంశాలు

1997 నుండి సేకరించిన అనుభవాల ఆధారంగా ఈ ప్రాథమిక సూత్రాలు, కార్యాచరణ మార్గదర్శకాలు అనేక కొత్త విధి విధానలను ముందుకు తెచ్చాయి.

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పథకాల వల్ల జరిగిన తొలగింపులు, సంబంధిత విస్థాపన లో మానవ హక్కుల ప్రమేయంపై ఈ మార్గదర్శకాలు దృష్టిపెట్టాయి. "అభివృద్ధి సంబంధిత విస్థాపన పై సమగ్ర మానవహక్కుల ప్రమేయం పై ఈ మార్గదర్శకాల" (ఇ/సి ఎన్.4/సబ్.2/1997/7, అనుబంధం) విస్తృత రూపం ఇవి. అంతర్జాతీయ చట్టం ప్రాతిపదికగా ఏర్పడ్డ ఈ మార్గదర్శకాలు ఈ క్రింది అంతర్జాతీయ సూత్రాలకు కూడా అనుగుణంగా ఉంటాయి. CESCR జనరల్ కామెంట్ 4(1191), జనరల్ కామెంట్ ౨ (1997), అంతర్గత విస్థాపనపై మార్గదర్శక సూత్రాలు (E/C N.4/1998/53/Add.B2), 60/147 తీర్మానంలో జనరల్ అసెంబ్లీ ఆమోదించిన "అంతర్జాతీయ మానవ హక్కుల చట్టపు, అంతర్జాతీయ మానవతావాద చట్టపు తీవ్ర ఉల్లంఘనల బాధితుల పరిష్కారం, పరిహారపు హక్కులపై ప్రాథమిక సూత్రాలు, మార్గదర్శకాలు", శరణార్థులు, నిర్వాసితుల ఆస్తి ఆవాసాల పూర్వస్థితీకరణపై సూత్రాలు (చూడుము. E/C N.4/ Sub.2/2005/17 మరియు Add.1)

## నిర్దిష్టంగా, ఈ మార్గదర్శకాలు:

- నిర్బంధ తొలగింపుల ప్రక్రియను నిర్వచిస్తాయి (పేరాలు 4-8);
- "పూర్తి సమర్థనీయత" తో, ప్రక్రియాత్మక పూచీ కత్తులతో ఏ "అసాధారణ పరిస్థితుల"

లో విస్థాపన జరుగవచ్చు ననేదానికి కఠినమైన ప్రమాణాలను నిర్దేశిస్తాయి (పేరా 21);

- తొలగింపులకు ముందు, తరువాత, తొలగింపులు కొనసాగుతున్న క్రమంలో మానవ హక్కులను కాపాడడానికి రాజ్యాలు తీసుకోవలసిన చర్యలను పేర్కొంటాయి. (పేరాలు 37–58).
- విస్థాపనకు ముందు సమగ్రమైన "తొలగింపుల ప్రభావ నిర్ధారణ" జరగాలని ఆదేశిస్తాయి (పేరాలు 32, 33).
- మానవ హక్కుల ప్రమాణాలకు అనుగుణంగా నష్ట పరిహారం, పూర్వస్థితీకరణ, సముచిత పునరావాసపు ఏర్పాట్లు జరగాలని ఆదేశిస్తాయి. (పేరాలు 42, 60–63).
- విస్థాపనకు దారితీసే ప్రకృతి వైపరిత్యాల వంటి ఇతర పరిస్థితుల పై ఉపయుక్తమైన మార్గదర్శనం ఇస్తాయి. (పేరాలు 52,55)
- ప్రతికూల పరిస్థితుల్లో నిర్వాసితులైన సమూహాలకుండే సముచిత ఆవాస హక్కుకు అనుగుణంగా "పునరావాస హక్కు"ను ధ్రువీకరిస్తాయి.(పేరాలు16, 52–56)
- ప్రస్తుతం తమ ఇళ్ళకు, భూములకు, పట్టాలు లేని వారందరికీ తక్షణ బాధ్యతగా భద్రత కల్పించాలని రాజ్యాలను ఆదేశిస్తాయి. (పేరాలు 23,25)
- స్త్రీలకు రక్షణ, హక్కులు వంటి అంశాలతో బలమైన జెండర్ దృక్పథాన్ని ఇస్తాయి. (పేరాలు 7, 15, 26, 29, 33, 34, 38, 39, 47, 50, 53, 54, 57, 58)
- బాలల సముచిత ఆవాస హక్కును పరిరక్షిస్తాయి (పేరాలు 21, 31, 33, 47, 50, 52, 54, 56)
- వికలాంగులు, అల్పసంఖ్యాక వర్గాలు, చారిత్రకంగా వివక్షకు గురైన వర్గాలు, వృద్ధులు మొదలైన బడుగు వర్గాలు సమూహాలపై తొలగింపుల ప్రభావం ఏ విధంగా వేరువేరుగా ఉంటుందో నొక్కి చెబుతూ, వీరందరి మానవహక్కులను పరిరక్షించాలని ఆదేశిస్తాయి. (పేరాలు 21, 29, 31, 33, 29, 38, 39, 54, 57);
- సంబంధిత మానవ హక్కుల పరిరక్షణను ఆదేశిస్తాయి:

1. పని / జీవనోపాధి కలిగి ఉండడం మానవ హక్కు (పేరాలు 43,52,63)
2. భూమి కలిగి ఉండడం మానవహక్కు (పేరాలు 16, 22, 25, 26, 30, 43, 56, 60, 61, 63, 71)
3. ఆహారం పొందటం మానవ హక్కు (పేరాలు 52,57)
4. ఆరోగ్యం మానవ హక్కు (పేరాలు 16,54–57,63,68)
5. విద్య మానవ హక్కు (పేరాలు 16,52,.57,60,63)

- రాజ్యేతర సంస్థల, వ్యక్తుల బాధ్యతలను నొక్కి చెబుతాయి. (పేరాలు 11,71–73)
- అల్పాదాయ బడుగు వర్గాలు నిర్బంధ తొలగింపులకు గురయ్యే అవకాశాన్ని మార్కెట్ శక్తులు పెంచకుండా జోక్యంచేసుకోవాలని రాజ్యాలను ఆదేశిస్తాయి. (పేరాలు 8,30).

## ఈ మార్గదర్శకాలు ఎలా ఉపయోగపడవచ్చు?

విస్థాపనను తక్కువలో తక్కువ చేయడం, వీలైనంత వరకు సుస్థిర ప్రత్యామ్నాయాల అమలును కోరడం ఈ మార్గదర్శకాల లక్ష్యం. విస్థాపన తప్పని సరైనచోట ఈ మార్గదర్శకాల లక్ష్యం. విస్థాపన తప్పని సరైన చోట ఈ మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించవలసిన రాజీలేని నిర్దిష్ట మానవహక్కుల ప్రమాణాలను నిర్దేశిస్తాయి.

## ఈ మార్గదర్శకాలు అనేక రకాలుగా ఉపయోగపడవచ్చు:

- విస్థాపన, పునరావాసాలకు బాధ్యత వహించే స్థానిక ప్రభుత్వాధికారులు, మునిసిపల్ అధికారులు, కార్పొరేట్ రంగ ప్రతినిధులు, పోలీసు అధికారుల వంటివారు చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలు మొదలైన వారి నియమావళిని, విధానాలను మెరుగుపరచడానికి, వారి చర్యలు ఏ మానవ హక్కులనూ ఉల్లంఘించకుండా మానవ హక్కుల ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడడానికి,
- నిర్వాసితుల, విస్థాపనకు గురయ్యే అవకాశమున్నవారి తరఫున పని చేసే పౌరసమాజ సంస్థల అవగాహనకు ఉపయోగపడతాయి. ప్రభావిత ప్రజలకు తమ మానవ హక్కుల గూర్చి, ప్రభుత్వ సంస్థల బాధ్యతల గూర్చి తెలిసుంటే వారు తమ హక్కుల కోసం, వాటి అమలుకోసం మరింత బాగా డిమాండు చేయగలుగుతారు.

- జాతీయ, అంతర్జాతీయ చట్టాలను అతిక్రమించకుండా పరిపాలనా వ్యవస్థపై, కార్పొరేట్ రంగం, ప్రభుత్వరంగ సంస్థలపై, ప్రభుత్వంపై నిఘా.
- శాసన, విధాన సంస్కరణలను ప్రభావితం చేస్తాయి. ప్రభావిత ప్రజల మానవ హక్కులను పరిరక్షించే న్యాయబద్ధమైన నియమావళి అమలుపై అభివృద్ధి, విస్థాపన, పునరావాసాలకు సంబంధించిన జాతీయ చట్టాలు, విధానాలు, పాలనాపరమైన నిర్ణయాల్లో ఈ మార్గదర్శకాలను పొందుపరచవచ్చు.
- పట్టణ గ్రామీణ ప్రణాళికల సమతౌల్యానికి, అవి మానవ హక్కుల ప్రమాణాల ప్రాతిపదికపై రూపొంది, సమాజంలోని వెనుకబడిన వర్గాల అవసరాలను తీర్చేలా ప్రణాళికావేత్తలకు మార్గదర్శకత్వం వహిస్తాయి.
- విస్థాపనను తగ్గించి, సముచితమైన, న్యాయమైన పునరావాసం కల్పించే దృష్టితో జాతీయ, అంతర్జాతీయ చట్టాలను వ్యాఖ్యానించడంలో, అమలు చేయడంలో న్యాయస్థానాలు, మానవ హక్కుల కమిషన్ల వంటి చట్టాన్ని అమలు చేసే సంస్థలకు సహకరిస్తాయి.
- ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల జవాబుదారీతనాన్ని పెంచుతాయి.
- విద్యార్థులకు, ఇతరులకు మానవహక్కుల పట్ల అవగాహన కల్పిస్తాయి.
- నిర్బంధ తొలగింపులకు వ్యతిరేకంగా, సముచిత ఆవాస భూ మానవహక్కుల గుర్తింపు, సాధన, పరిరక్షణలకోసం జాతీయ, అంతర్జాతీయ ప్రచారోద్యమాలను పురికొల్పుతాయి.

## మార్గదర్శకాలు పై కరదీపిక

ఈ మార్గదర్శకాలు నిర్బంధ తొలగింపులను నిరోధించడానికి, తొలగింపులు జరిగిన పక్షంలో మానవ హక్కులు ప్రమాణాలను అనుగుణంగా సరైన పునరావాసం, పూర్వస్థితీకరణ బాధితులకు అందేలా చూడడానికి ముఖ్యమైన సాధనంగా ఉపయోగ పడతాయి. ఈ **కరదీపిక** ఈ మార్గదర్శకాలను పాఠకులకు పరిచయం చేస్తుంది.

ఈ కరదీపికలో మొదట ఈ మార్గదర్శకాల ప్రధానాంశాలలో సారాంశ పాఠం, ఆ తరువాత వాటి పూర్తి పాఠం ఉంటాయి.

ఈ మార్గదర్శకాలపై అవగాహన పెంపొందించడంతో బాటు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో మానవహక్కుల ప్రమాణాలను నెలకొల్పే క్రమానికి దోహదం చేసే వివిధ సంస్థలు, వ్యక్తులు ఈ మార్గదర్శకాలను అవలంబించేలా ప్రోత్సహించడం ఈ కరదీపిక లక్ష్యం. మానవహక్కులు, ముఖ్యంగా సముచిత ఆవాసం, పని, భూమి, ఆవాస, వ్యక్తిగత భద్రత హక్కులు, గౌరవింపబడి, పరిరక్షింపబడి, సాధింప బడేలా ఈ ఐక్యరాజ్యసమితి మార్గదర్శకాలు విస్తృత ప్రచారం పొందుతాయనీ, వీలైనన్ని భాషల్లో అనువదించబడతాయనీ, సంబంధిత అధికారులు వాటిని అవలంబించగలుగుతారనీ, చట్టాల్లో, విధానాల్లో వీటిని పొందుపరుస్తారనీ ఆశిస్తున్నాం.

# సారాంశం

మార్గదర్శకాల్లోని కీలకమైన అంశాలను, ప్రతి సెక్షన్‌లోని సూత్రాలను ఈ సారాంశం ప్రస్తావిస్తుంది. పాఠకులకు ఒక స్థూల పరిచయం ఇవ్వడం ఈ సారాంశం ఉద్దేశ్యం. దీని తరువాత మార్గదర్శకాల పూర్తి పాఠం ఉంటుంది.

## 1. పరిధి - స్వభావం (పేరాలు 1-10)

సముచిత ఆవాసహక్కును, ఇతర సంబంధిత మానవ హక్కులను పరిరక్షించే అంతర్జాతీయ శాసన అధికార పత్రాల కారణంగా ఆవాసాల నుండి, భూమినుండి నిర్బంధ తొలగింపులకు పాల్పడకుండే బాధ్యత, అవి జరగనీయకుండా చూసే బాధ్యత రాజ్యాలకు ఉంటుంది. అవిభాజ్యమైన మానవ హక్కుల దృక్కోణాని కనుగుణంగా, "గోప్యత (privacy), కుటుంబం, ఇల్లు, ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించి ఏ వ్యక్తి విషయాలలోనూ అకారణంగానూ, చట్టవ్యతిరేకంగానూ జోక్యం చేసుకోరాదు". పైగా, "ప్రతి ఒక్కరికీ అటువంటి జోక్యంనుండి దాడుల నుండి చట్టపరమైన రక్షణ పొందే హక్కు ఉంటుంది."

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో జరిగే అభివృద్ధి సంబంధిత తొలగింపులు, సంబంధిత విస్థాపనలో మానవ హక్కుల ప్రమేయం గూర్చి ఈ మార్గదర్శకాలు చర్చిస్తాయి. అంతర్జాతీయ మానవహక్కుల ప్రమాణాల సందర్భంలో "నిర్బంధ తొలగింపుల"కు సంబంధించిన అన్ని నిర్వచనాలను పరిగణనలోనికి తీసుకుంటూనే, వ్యక్తులు, వర్గాలు, సమూహాలు ఆక్రమించుకుని ఆధారపడ్డ ఆవాసాలు, భూములు, ఉమ్మడి ఆస్తి వనరుల నుండి నిర్బంధంగా గానీ అప్రయత్నంగా గానీ వారిని విస్థాపనకు గురిచేసి, వారికి చట్టపరంగాగానీ, మరేవిధంగాగానీ రక్షణ కల్పించకుండా, ఒకచోట నివాసముండి పని చేసుకునే వారి శక్తిని హరించే, పరిమితం చేసే చట్టాలను, వాటిలో లోపాలకు ఈ ప్రస్తుత మార్గదర్శకాలు వర్తిస్తాయి. అంతర్జాతీయ చట్టం క్రింద నిర్బంధ తొలగింపులకు ఒక ప్రత్యేక స్థానముంది. సముచిత ఆవాస హక్కులో కీలకాంశమైన చట్టపరంగా భద్రత కలిగిన అనుభవహక్కు (tenure) లేకపోవడానికీ, ఈ ప్రక్రియకూ తరచుగా సంబంధ ముంటుంది.

సముచిత ఆవాసహక్కు, ఆహారం, నీరు, ఆరోగ్యం, విద్య,పని, వ్యక్తిగతభద్రత, గృహ భద్రత, క్రూరమైన, అమానవీయమైన, కించపరిచే ప్రవర్తన నుండి స్వేచ్ఛ, గమన స్వేచ్ఛ వంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అనేక మానవహక్కుల ఉల్లంఘనలు నిర్బంధ తొలగింపుల ప్రక్రియలో జరుగుతోంది. అసాధారణమైన పరిస్థితుల్లో మాత్రమే అదికూడా అంతర్జాతీయ మానవ హక్కుల, మానవతా చట్టానికి అనుగుణంగానే చట్టపరంగా తొలగింపులు జరగాలి.

## 2. సాధారణ విధులు (పేరాలు 11-36)

### ఎ.బాధ్యులు - విధుల స్వభావం (పేరాలు 11-12):

నిర్బంధ తొలగింపులకు సంబంధించి వివిధ సంస్థలకు, వ్యక్తులకు అనేక స్థాయిల్లో ప్రమేయమున్నప్పటికీ, ఈ మార్గదర్శకాల్లో ప్రతిఫలించిన విధంగా వివిధ ఒప్పందాల్లో అంతర్జాతీయచట్టాల్లో పొందుపరచిన హక్కులను గౌరవించే విధంగా మానవహక్కులను, మానవీయ సూత్రాలను వర్తింప జేయాల్సిన ప్రధాన బాధ్యత ప్రభుత్వాలదే. అయితే, ప్రాజెక్టు మేనేజర్లు, సిబ్బంది, అంతర్జాతీయ సంస్థలు, కార్పొరేషన్లు, భూస్వాములు వంటి వారిని  ఈ బాధ్యత నుండి తప్పించినట్టు అర్థం కాదు.

### బి.మౌలిక మానవ హక్కు సూత్రాలు (పేరాలు 13-20)

అంతర్జాతీయ చట్టం ప్రకారం, నిర్బంధ తొలగింపుల నుండి రక్షణ కల్పించడం, సముచిత ఆవాస హక్కును, అనుభవ హక్కు భద్రతను కల్పించడం రాజ్యాల బాధ్యత. ఈ హక్కులను పరిరక్షించడంలో జాతి, రంగు, లింగం, భాష, మతం, విశ్వాసం, రాజకీయపరమైన లేక ఇతర అభిప్రాయం, జాతీయత, తెగ, సామాజిక వర్గం, చట్టపరమైన, సామాజిక హోదా, వయస్సు, వైకల్యం, ఆస్తి, పుట్టుక వంటి అంశాల ప్రాతిపదికపై ఎటువంటి వివక్షా చూపరాదు. నిర్బంధ తొలగింపుల నుండి రక్షణలో సముచిత ఆవాస, అనుభవహక్కుల భద్రతలో ఈ మార్గదర్శకాల్లో చూపిన విధంగా స్త్రీ, పురుషులకు సమానహక్కును గుర్తించాలి.

### సి. రాజ్యవిధుల అమలు (పేరాలు 21-27)

అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే తొలగింపులు జరిగేలా ప్రభుత్వాలు చూడాలి. తొలగింపులు అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అనేక మానవహక్కుల పై ప్రతికూల

ప్రభావం చూపడంవల్ల చేత వాటికి పూర్తి సమర్థనీయత అవసరం. ఏ తొలగింపుకైనా (ఎ) చట్టబద్ధత ఉండాలి (బి) అంతర్జాతీయ మానవహక్కుల చట్టానికి అనుగుణంగా జరగాలి (సి) సార్వజనీన సంక్షేమం దృష్ట్యా మాత్రమే జరగాలి (డి) హేతుబద్ధంగానూ, కావలసినంతమేరకే జరగాలి (ఇ) న్యాయమైన, పూర్తి నష్ట పరిహారం, పునరావాసం కల్పించేలా క్రమబద్ధీకరింపబడాలి (ఎఫ్) ఈ ప్రస్తుత మార్గదర్శకాలకు అనుగుణంగా జరగాలి. జాతీయ చట్టం క్రింద వారి ఆవాసాలకు, ఆస్తికి పట్టా ఉన్నా లేకున్నా, ప్రభావిత వ్యక్తులకు, వర్గాలకు అందరికీ ఈ మార్గదర్శకాల్లో పొందుపరచిన రక్షణ వర్తిస్తుంది.

## డి. నివారక వ్యూహాలు, విధానాలు, కార్యక్రమాలు (పేరాలు 28–36)

నిర్బంధతొలగింపులు, తదనంతర పరిణామాల నుండి వ్యక్తుల్ని, వర్గాలను, సమూహాలను సమర్థవంతంగా రక్షించడానికి తగిన వ్యూహాలను, విధానాలను, కార్యక్రమాలను వీలైనంతమేరకు ప్రభుత్వాలు అనుసరించాలి. సంబంధిత వ్యూహాలు, విదానాలు, కార్యక్రమాలు అంతర్జాతీయ మానవహక్కుల సూత్రాలతో సరిపోలుతున్నాయో లేదో చూడడానికి ప్రభుత్వాలు సమగ్ర సమీక్షలు నిర్వహించాలి. నిర్బంధ తొలగింపుల వెనుకనున్న భూ స్పెక్యులేషన్, రియల్ ఎస్టేట్ వంటి కారణాలను నిర్మూలించడానికి తగిన నిర్దిష్ట నివారక చర్యల్ని ప్రభుత్వం తీసుకోవాలి.

విస్థాపనను తగ్గించే వ్యూహాలపై ప్రభుత్వాలు ప్రధానంగా దృష్టి సారించాలి. అభివృద్ధి సంబంధిత తొలగింపులు, విస్థాపనకు దారితీసే ఏ ప్రాజెక్టునైనా ప్రారంభించే ముందు సమగ్రమైన, సంపూర్ణమైన ప్రభావ నిర్ధారణ (Impact assessment) నిర్వహించాలి. దీనిద్వారా ఆ ప్రాజెక్టు వల్ల ప్రభావితమయ్యే వ్యక్తులు, వర్గాలు, సమూహాల మానవహక్కులను, నిర్బంధ తొలగింపులనుండి రక్షణ పొందే హక్కును పూర్తిగా సంరక్షించేందుకు పూనుకోవాలి. నష్టాన్ని తగ్గించే ప్రత్యామ్నాయాలు, వ్యూహాల అన్వేషణ "తొలగింపు ప్రభావ" నిర్ధారణలో భాగం కావాలి. మహిళలు, పిల్లలు, వృద్ధులు, సమాజంలోని వివిధ బడుగు వర్గాలపై నిర్బంధ తొలగింపులు భిన్నంగా చూపే ప్రభావాన్ని ఈ ప్రభావ నిర్ధారణలు పరిగణనలోకి తీసుకోవాలి.

## 3. తొలగింపులకు ముందు (పేరాలు 37-44)

పట్టణ, గ్రామీణ ప్రణాళిక, అభివృద్ధిక్రమాలు ప్రభావిత ప్రజలందరినీ భాగస్వాములను చేసుకొని, ఈ క్రింది అంశాలను కలిగి వుండాలి.

(ఎ) తొలగింపులు ప్రతిపాదిస్తున్నామని, ప్రతిపాదిత ప్రణాళికలు, ప్రత్యామ్నాయాలపై బహిరంగ విచారణ ఉంటుందని ప్రభావితమయ్యే వ్యక్తులందరికీ తగువిధమైన నోటీసులు పంపాలి.

(బి) భూ రికార్డులు, బడుగువర్గాల సంరక్షణను చేపట్టే చర్యల్లో భాగంగా ప్రతిపాదించే సమగ్ర పునరావాస ప్రణాళికలు వంటి సంబంధిత సమాచారాన్ని ముందుగానే అధికారులు బహుళ ప్రచారంలో పెట్టాలి.

(సి) ప్రతిపాదిత ప్రణాళికపై బహిరంగ సమీక్షకు, వ్యాఖ్యలకు, అభ్యంతరాలకు తగినంత వ్యవధి ఇవ్వాలి.

(డి) ప్రభావిత ప్రజలకు వారి హక్కులు, ప్రత్యామ్నాయాలపై చట్టపరమైన, సాంకేతికపరమైన, ఇతర విధాల సలహాలు పొందడానికి తగిన అవకాశాలు ఇచ్చి ఆ దిశగా చర్యలు చేపట్టాలి.

(ఇ) ప్రభావితమైన వ్యక్తులకు, వారి తరపున వాదించే వారికి తొలగింపు నిర్ణయాన్ని సవాలు చేయడానికి, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేయడానికి, వారి కోర్కెల్ని, అభివృద్ధి ప్రాధాన్యతల్ని ప్రకటించడానికి అవకాశం కల్పించే విధంగా బహిరంగ విచారణ నిర్వహించాలి.

తొలగింపులకు అన్ని వీలైన ప్రత్యామ్నాయలనూ ప్రభుత్వాలు క్షుణ్ణంగా పరిశీలించాలి. మహిళలు, ఆదివాసులు, వికలాంగులు వంటి ప్రభావితమయ్యే అవకాశమున్న వర్గాలకు, వ్యక్తులకు, వారి తరపున పనిచేసే వారికి, మొత్తం క్రమంలో సంబంధిత సమాచారం పొందే హక్కు, సంపూర్ణంగా సంప్రదింపులు జరిపే హక్కు, భాగస్వాములయే హక్కు, అధికారులు పరిగణనలోనికి తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయాలు ప్రతిపాదించే హక్కు ఉంటాయి.

తొలగింపులకు సంబంధించిన ఏ నిర్ణయమైనా స్థానిక భాషలో లిఖిత పూర్వకంగా సంబంధిత వ్యక్తులందరికి చాలా ముందుగా తెలియబరచాలి.

తొలగింపులు వ్యక్తుల్ని నిరాశ్రయుల్ని చేయరాదు. ఇతర మానవహక్కుల ఉల్లంఘనలకు గురిచేయరాదు. ఇళ్ళనిర్మాణం, నీరు, విద్యుచ్ఛక్తి, పారిశుద్ధ్యం, పాఠశాలలు, రోడ్లు, భూమి, స్థలాల కేటాయింపు వంటి పునరావాస ఏర్పాట్లన్నీ ఈ మార్గదర్శకాలకు

అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మానవ హక్కుల సూత్రాలకు అనుగుణంగా ఉండి, తొలగింపులకు గురయ్యేవారిని వారి మొదటి నివాసాల నుండి తరలించే లోపే పూర్తి కావాలి.

## 4. తొలగింపుల క్రమంలో (పేరాలు 45-51)

తొలగింపులు జరిగే సమయంలో ఆ స్థలంలో ప్రభుత్వాధికారులు తప్పనిసరిగా ఉండాలనేది మానవహక్కుల ప్రమాణాలను గౌరవించడంలో భాగం. ప్రభావిత ప్రజల గౌరవానికి, ప్రాణభద్రత మానవహక్కులకు భంగం కలిగే రీతిలో తొలగింపులు జరగరాదు. తొలగింపులు జరిగే క్రమంలో మహిళలు లైంగికపరమైన హింసకూ, వివక్షకు గురికాకుండా, పిల్లల మానవహక్కులు కాపాడబడేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో, రాత్రి వేళల్లో, పండుగలు, మతపరమైన సెలవురోజుల్లో, ఎన్నికల ముందు, పాఠశాలల పరీక్షల సమయంలో పరీక్షల ముందు తొలగింపులు జరుగరాదు. ఎవరూ ఏ హింసాత్మక చర్యలకూ, దాడులకూ గురికాకుండా ప్రభుత్వాలు, వాటి ప్రతినిధులూ తగిన చర్యలు తీసుకోవాలి.

## 5. తొలగింపుల తరువాత - తక్షణ సహాయ పునరావాస చర్యలు (పేరాలు 52-58)

న్యాయమైన నష్టపరిహారం, తగినంత నివాస వసతి, వీలైన సమయంలో పూర్వస్థితీకరణ అందించవలసిన బాధ్యత వున్న ప్రభుత్వం లేక ఇతర సంస్థలు అత్యంత అసాధారణ పరిస్థితులలో తప్ప తొలగింపులు జరిగిన వెంటనే అవన్నీ కల్పించాలి. అయితే పరిస్థితులతో సంబంధం లేకుండా, వివక్ష చూపకుండా సంబంధిత అధికారులు తొలగింపులకు గురైన వ్యక్తులకు, వర్గాలకూ, ముఖ్యంగా తమ బాగోగులు తాము చూసుకోలేని స్థితిలో ఉన్నవారికి, కనీసంగా ఈ క్రింది సౌకర్యాలు భద్రతతోపాటూ కల్పించాలి: (ఏ) ఆహారం, త్రాగునీరు, పారిశుద్ధ్యం; (బి)కనీస నివాస సదుపాయం, ఆవాసం; (సి) తగిన దుస్తులు; (డి) జంతువులకు మేత, ఇదివరకు ఆధారపడిన ఉమ్మడి ఆస్తివనరులను ఉపయోగించుకునే అవకాశం; (జి) పిల్లలకు విద్య, పిల్లల సంరక్షణకు సౌకర్యాలు. ఒకే ఉమ్మడి కుటుంబానికి, సమూహానికి చెందిన సభ్యుల తొలగింపుల వల్ల ఒకరికొకరు దూరం కాకుండా రాజ్యాలు జాగ్రత్త వహించాలి. ఈ క్రింది అంశాలపై

ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: (ఎ) మహిళల, పిల్లల ఆరోగ్య అవసరాలు. అవసరమైన చోట మహిళా వైద్యసేవకులను అందుబాటులో ఉంచాలి. పునరుత్పత్తి ఆరోగ్యసేవలు, లైంగికపరమైన, ఇతర దాడులకు గురైన బాధితులకు సలహాసేవలు అందుబాటులో ఉంచాలి. (బి) తొలగింపుల వల్ల, వేరే చోటికి తరలించడం వల్ల ఎవరికైనా జరుగుతూ ఉన్న వైద్యంలో అంతరాయం కలుగకుండా చూడాలి. (సి) తరలించిన చోట హెచ్ ఐ వి/ఎయిడ్స్ వంటి అంటువ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు తీసుకోవాలి.

అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాన్ని అనుసరించి తరలించిన చోట సముచిత ఆవాసానికి ఈ క్రింది సౌకర్యాలు ఉండాలి: (ఎ) అనుభవహక్కు భద్రత (Security of tenure); (బి) త్రాగునీరు, వంటకోసం, వెచ్చదనం కోసం, వెలుతురు కోసం ఇంధన సదుపాయం, పారిశుద్ధ్యం, పరిశుభ్ర పరచుకునే సదుపాయాలు,ఆహార నిల్వకు సదుపాయం, వ్యర్థపదార్థాల పరిష్కారానికి, మురుగునీటి పారుదలకు సదుపాయాలు, అత్యవసర సేవలు, అవసరమైన చోట ప్రాకృతిక, ఉమ్మడి వనరుల అందుబాటు; (సి) తాహతుకు తగిన ఆవాసం; (డి) తగినంత స్థలం కలిగి, నివాసితులను చలి, తేమ, వేడిమి, వర్షం, గాలులనుండి, ఆరోగ్యానికి హాని చేసే ఇతర ప్రమాదాలనుండి, నిర్మాణ ప్రమాదాల నుండి, వ్యాధి కారణాల నుండి రక్షించగలిగే నివాసయోగ్యమైన, నివాసితులకు భౌతిక భద్రత కల్పించే ఆవాసం; (ఇ) బడుగు వర్గాలకు అందుబాటులో ఉండడం; (ఎఫ్) ఉపాధి మార్గాలు, ఆరోగ్యసేవలు, పాఠశాలలు, శిశు సంరక్షణ కేంద్రాలు, ఇతర సామాజిక సౌకర్యాలు పట్టణప్రాంతాల్లోనైనా, గ్రామీణ ప్రాంతాల్లో నైనా అందుబాటులో ఉండడం; (జి) సాంస్కృతికంగా తగిన ఆవాసం. గృహ భద్రత కోసం, సముచిత ఆవాసానికి ఈ క్రింది ముఖ్యలక్షణాలు కూడా ఉండాలి: గోప్యత, భద్రత; నిర్ణయాలు తీసుకోవడంలో భాగస్వామ్యం; హింసనుండి స్వేచ్ఛ; అనుభవించిన హక్కుల ఉల్లంఘనలకు పరిష్కార మార్గాలు అందుబాటులో ఉండడం.

## 6. నిర్బంధ తొలగింపులకు పరిహారాలు (పేరాలు 59-68)

నిర్బంధ తొలగింపులకు గురయ్యే ప్రమాదమున్న లేదా గురయిన వ్యక్తులందరికి తక్షణ పరిహారం పొందే హక్కుంటుంది. న్యాయమైన విచారణ, న్యాయసలహా, సహాయం అందుబాటులో ఉండడం, తిరిగి ఇచ్చివేయడం, పూర్వస్థితీకరణ, పునఃస్థిరీకరణ, పునరావాసం, నష్టపరిహారం తగిన పరిహారాల్లోకి వస్తాయి. ఇవి అంతర్జాతీయ మానవ

హక్కుల చట్టపు, అంతర్జాతీయ మానవతావాద చట్ట తీవ్ర ఉల్లంఘనల బాధితుల పరిష్కారం, పరిహారపు హక్కులపై ప్రాథమిక సూత్రాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా వుండాలి.

**ఎ. నష్టపరిహారం** (పేరాలు 60-63)

ఉల్లంఘన తీవ్రత, ప్రతి సంఘటనలో ప్రత్యేక పరిస్థితులను బట్టి ఆర్థికంగా అంచనా వేయగలిగిన ఏ నష్టానికైనా నష్టపరిహారం ఇవ్వాలి. భూమి, ఉమ్మడి ఆస్తి వనరుల రూపంలో ఇచ్చే నిజమైన నష్టపరిహారానికి బదులుగా ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బు రూపంలో నష్ట పరిహారం ఇవ్వరాదు. భూమి తీసుకున్న చోట, తొలగింపుకు గురైన వారికి గుణాత్మకంగా పరిమాణంలో, విలువలో సమానమైనదైనా అంతకన్నా మెరుగైనదైనా భూమిని నష్టపరిహారంగా ఇవ్వాలి. అన్ని నష్టపరిహార చెల్లింపులో స్త్రీ పురుషులిద్దరినీ సమాన లబ్ధిదారులను చేయాలి.

**బి. పూర్వస్థితీకరణ - తిరిగి వెళ్ళుట** (పేరాలు 64-67)

తిరిగి వెళ్ళడం సాధ్యమయినపుడు లేదా ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా సరైన పూర్వస్థితీకరణ సాధ్యం కానపుడు, బాధితులు ఇచ్ఛాపూర్వకంగా క్షేమంగా, భద్రంగా గౌరవప్రదంగా తమ ఆవాసాలకు, ఆవాస ప్రాంతాలకు తిరిగి వెళ్ళే పరిస్థితులు, ఆర్థికపరమైన, ఇతరమైన వనరులు సంబంధిత అధికారులు కల్పించాలి.తమ నివాసాలకు తిరిగి రావడం, ఆస్తి సంపదలు తిరిగి పొందడం వీలుకాని పక్షంలో బాధితులు తగిన నష్టపరిహారంగానీ, ఇతర పరిహారాలు గానీ పొందేలా సంబంధిత అధికారులు చూడాలి.

**సి.పునఃస్థిరీకరణ, పునరావాసం** (పేరా 68)

తిరిగి వెళ్ళే హక్కుకు అందరూ ప్రాధాన్య ఇవ్వవలసినా, కొన్ని పరిస్థితుల్లో (సార్వజనీన సంక్షేమం, రక్షణ, ఆరోగ్యం మానవహక్కుల పరిరక్షణ నిర్దేశించిన చోట) నిర్దిష్ట వ్యక్తులు, వర్గాల సమూహాలను, అభివృద్ధి సంబంధిత నిర్బంధ తొలగింపుల కారణంగా పునఃస్థిరీకరించవలసి రావచ్చు. అలాంటి పునఃస్థిరీకరణ న్యాయబద్ధమైన పద్ధతిలో సమానత్వ ప్రాతిపదికపై అంతర్జాతీయ మానవహక్కుల చట్టానికి అనుగుణంగా జరగాలి.

## 7. పర్యవేక్షణ, మూల్యాంకనం, తదనంతర కార్యాచరణ

తమ భూభాగంలో జరిగే నిర్బంధ తొలగింపులు, ఇతర విధాలైన తొలగింపుల

దీర్ఘకాలిక పరిణామాలు, సంఖ్య, స్వభావం నిర్ధారించడానికి పరిమాణాత్మక, గుణాత్మక మూల్యాంకనాలను రాజ్యాలు చురుగ్గా పర్యవేక్షించి నిర్వహించాలి. నేర్చుకున్న పాఠాలనుండి అత్యుత్తమ ఆచరణ సూత్రాలను, సమస్యలు పరిష్కరించే అనుభవాలను అభివృద్ధి చేసే దిశగా ఉపకరించడానికి ప్రజానీకానికి, సంబంధిత అంతర్జాతీయ సంస్థలకు పర్యవేక్షక నివేదికలు, గమనించిన అంశాలు అందుబాటులో ఉంచాలి.

## 8. అంతర్జాతీయ సంస్థల వంటి అంతర్జాతీయ సమూహాల పాత్ర

(పేరాలు 71-74)

ఆవాస, భూ, ఆస్తి మానవహక్కుకు మద్దతిచ్చి, నెరవేర్చే బాధ్యత అంతర్జాతీయ సమూహంపై ఉంది. అంతర్జాతీయ ద్రవ్య, వాణిజ్య, అభివృద్ధి, ఇతర సంబంధిత సంస్థలు, వాటిలో ఓటుహక్కున్న సభ్య, దాత రాజ్యాలతో సహా, అంతర్జాతీయ మానవహక్కుల చట్టం, సంబంధిత ప్రమాణాల క్రింద నిర్బంద తొలగింపులపై నిషేధం ఉన్న విషయాన్ని పూర్తిగా పరిగణనలోకి తీసుకోవాలి. అంతర్జాతీయ కార్పొరేషన్లు, ఇతర వాణిజ్య సంస్థలు తమతమ కార్యకలాపాలున్న ప్రాంతాల్లో సముచిత ఆవాస మానవ హక్కును, నిర్బంధ తొలగింపు లపైనున్న నిషేధాన్ని గౌరవించాలి.

# పూర్తి పాఠం

## 1. పరిధి - స్వభావం

1. సముచిత ఆవాస మానవహక్కు, ఇతర సంబంధిత మానవ హక్కులను పరిరక్షించే అంతర్జాతీయంగా చట్టబద్ధమైన అనేక మానవహక్కుల అధికార పత్రాల్లో, భూమినుండి, ఆవాసాల (ఇండ్లు) నుండి నిర్బంధ తొలగింపులు జరుగకుండా ఉండే, జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వాల కున్నదని నిర్దేశించారు. సార్వత్రిక మానవహక్కుల ప్రకటన, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల ప్రకటన, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక (ఆర్టికల్ 2 పేరా 1), బాలల హక్కులపై ఒప్పందం (ఆర్టికల్ 27, పేరా 3), మహిళల పట్ల అన్ని రూపాల వివక్షల నిర్మూలన ఒప్పందంలో వివక్షకు వ్యతిరేకంగా ఆర్టికల్ 14, పేరా 2 హెచ్‌లో పొందుపరచిన అంశాలు, అన్ని రూపాల్లో జాతివివక్ష నిర్మూలనపై అంతర్జాతీయ ఒప్పందంలో ఆర్టికల్ 5(ఇ) – ఈ అంతర్జాతీయ అధికార పత్రాల్లో కొన్ని.

2. దీనికి తోడు, అవిభాజ్యమైన మానవహక్కుల దృక్కోణానికనుగుణంగా, పౌర, రాజకీయ హక్కులపై అంతర్జాతీయ ఒడంబడికలోని ఆర్టికల్ 17 ప్రకారం "గోప్యత, కుటుంబం, ఇల్లు, ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించి ఏ వ్యక్తి విషయాలలోనూ ఆకారణంగానూ, చట్టవ్యతిరేకంగానూ జోక్యం చేసుకోరాదు". ఇంకా, "ప్రతి ఒక్కరికీ అటువంటి జోక్యం నుండి దాడుల నుండి చట్టపరమైన రక్షణ పొందే హక్కుంటుంది. బాలల హక్కుల ఒడంబడిక లో ఆర్టికల్ 16, పేరా 1 లో ఇలాంటి నిబంధనే ఉన్నది. అంతర్జాతీయ చట్టంలో సంబంధిత పత్రాలు ఇవి: శరణార్థుల హోదాకు సంబంధించి 1951 ఒప్పందంలో ఆర్టికల్ 21; స్వతంత్రదేశాల్లో మూల ఆర్గనైజేషన్ ఒప్పందం నెం 169లో ఆర్టికల్ 16 (1989); యుద్ధ సమయంలో పౌరుల పరిరక్షణకు సంబంధించి ఆగస్టు 12, 1949న జరిగిన జెనీవా ఒప్పందంలో ఆర్టికల్ 49 (నాలుగో జెనీవా ఒప్పందం).

3. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో జరిగే అభివృద్ధి సంబంధిత తొలగింపులు, సంబంధిత విస్థాపనలో మానవ హక్కుల ప్రమేయం గూర్చి ఈ మార్గదర్శకాలు చర్చిస్తాయి. “అభివృద్ధి సంబంధిత విస్థాపనపై సమగ్ర మానవహక్కుల మార్గదర్శకాల” (ఇ/సి ఎన్. 4/సబ్. 2/1997/7, అనుబంధం) విస్తృతరూపం ఇవి. అంతర్జాతీయ చట్టం ప్రాతిపదికగా ఏర్పడ్డ ఈ మార్గదర్శకాలు ఈ క్రింది అంతర్జాతీయ పత్రాలకు కూడా అనుగుణంగా ఉంటాయి. CESCR జనరల్ కామెంట్ 4 (1991), జనరల్ కామెంట్ 7 (1997), అంతర్గత విస్థాపనపై మార్గదర్శక సూత్రాలు (E/CN.4/1998/53/ Add.2), 60/147 తీర్మానంలో జనరల్ అసెంబ్లీ ఆమోదించిన “అంతర్జాతీయ మానవ హక్కుల చట్టపు, అంతర్జాతీయ మానవతావాద చట్టపు తీవ్ర ఉల్లంఘనల బాధితుల పరిష్కారం, పరిహారపు హక్కులపై ప్రాథమిక సూత్రాలు, మార్గదర్శకాలు”, శరణార్థులు, నిర్వాసితుల ఆస్తి ఆవాసాల పూర్వ స్థితీకరణ పై సూత్రాలు చూడుము.

4. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాల సందర్భంలో “నిర్బంధ తొలగింపుల”కు సంబంధించిన అన్ని నిర్వచనాలను పరిగణనలోనికి తీసుకుంటూనే, వ్యక్తులు, వర్గాలు, సమూహాలు ఆక్రమించుకుని ఆధారపడ్డ ఆవాసాలు, భూములు, ఉమ్మడి ఆస్తి వనరులనుండి నిర్బంధంగా గానీ అప్రయత్నంగాగానీ వారిని విస్థాపనకు గురిచేసి, వారికి చట్టపరంగా గానీ, మరేవిధంగా గానీ రక్షణ కల్పించకుండా, ఒకచోట నివాసముండి పనిచేసుకునే వారి శక్తిని హరించే, పరిమితం చేసే చట్టాలకు, వాటిలో లోపాలకు ఈ ప్రస్తుత మార్గదర్శకాలు వర్తిస్తాయి.[ఎ]

5. అంతర్జాతీయ చట్టంక్రింద నిర్బంధ తొలగింపులకు ఒక ప్రత్యేక స్థానముంది. సముచిత ఆవాస హక్కులో కీలకాంశమై చట్టపరంగా భద్రత కలిగిన అనుభవహక్కు (tenure) లోపించడానికీ, ఈ ప్రక్రియకూ తరచుగా సంబంధముంటుంది. జనాభా బదిలీ, ప్రజా బాహుళ్య బహిష్కరణ, భారీ ఎత్తున ప్రజల నిష్క్రమణ, జాతి నిర్మూలన, ప్రజలను తమ ఇళ్ళనుండి, భూములనుండి, సమూహాల నుండి నిర్బంధంగానో, అప్రయత్నంగానో విస్థాపనకు గురిచేసే ఇతరచర్యల వంటి పరిణామాల్లో నిర్బంధ

ఎ. చట్టప్రకారం, అంతర్జాతీయ మానవహక్కుల ఒప్పందాలకనుగుణంగా జరిగిన తొలగింపులకు ఈ నిర్బంధ తొలగింపుల నిషేధం వర్తించదు.

తొలగింపులను, అనియత విస్థాపన (arbitrary displacement)[బి] కు పోలికలుంటాయి.

6. సముచిత ఆవాసహక్కు, ఆహారం, నీరు, ఆరోగ్యం, విద్య, పని, వ్యక్తిగత భద్రత, గృహభద్రత, క్రూరమైన, అమానవీయమైన, కించపరచే ప్రవర్తన నుండి స్వేచ్ఛ, గమన స్వేచ్ఛ వంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అనేక మానవహక్కుల ఉల్లంఘన నిర్బంధ తొలగింపుల ప్రక్రియలో జరుగుతుంది. అసాధారణమైన పరిస్థితుల్లో మాత్రమే, అదికూడా అంతర్జాతీయ మానవహక్కుల, మానవతా చట్టానికి అనుగుణంగానే చట్టపరంగా తొలగింపులో జరగాలి.

7. నిర్బంధ తొలగింపులు అసమానతనూ, సామాజిక సంఘర్షణనూ, వేరుచేయడాన్ని, "వెలి" నీ తీవ్రతరం చేసి, నిరుపేదలపై, సామాజికంగా, ఆర్థికంగా బలహీనమైన వర్గాలపై, ముఖ్యంగా స్త్రీలు, పిల్లలు, అల్పసంఖ్యాక వర్గాలు, ఆదివాసులపై అనివార్యంగా ప్రభావం చూపుతాయి.

8. ప్రస్తుత మార్గదర్శకాల సందర్భంలో, "ప్రజాహితం" చేకూర్చే నెపంతో యోచించి, అమలు చేసే తొలగింపులు అభివృద్ధి సంబంధిత తొలగింపుల క్రిందకు వస్తాయి. ఉదాహరణకు, అభివృద్ధి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు (భారీ ఆనకట్టలు, భారీ పారిశ్రామిక, విద్యుత్ ప్రాజెక్టులు, గనులు ఇతర త్రవ్వకం పరిశ్రమలు); పట్టణ నవీకరణ, నగర సుందరీకరణ, వ్యవసాయ, ఇతర ప్రయోజనాలను భూ వినియోగ కార్యక్రమాలు; ఆస్తి, రియల్ ఎస్టేట్, భూ తగాదాలు; అదుపులేని భూస్పెక్యులేషన్; – భారీ అంతర్జాతీయ వాణిజ్య, క్రీడా సందర్భాలు; కుహనా పర్యావరణ ప్రయోజనాలు. అంతర్జాతీయ అభివృద్ధి సాయంతో జరిగే కార్యక్రమాలు కూడా వీటిలోకి వస్తాయి.

9. పర్యావరణం వినాశనం, నష్టం వల్ల సంభవించే విస్థాపన, సామాజిక అల్లర్లు, ప్రాకృతిక, మానవకారణ విపత్తులు, ఉద్రిక్తతలు అశాంతి, దేశీయ అంతర్జాతీయ పరిణామాలకు దారితీసే అంతర్గత, అంతర్జాతీయ, మిశ్రమ సంఘర్షణలు, అత్యవసర పరిస్థితులు, గృహహింస, కొన్ని సాంస్కృతిక, సాంప్రదాయిక ఆచారాల కారణంగా

బి. అంతర్గత విస్థాపనపై మార్గదర్శక సూత్రాల్లో 6 వ సూత్రానికి అనుగుణంగా

జరిగే తొలగింపులు, తరలింపులు సముచిత ఆవాసహక్కు వంటి వర్తమాన మానవహక్కులు మానవతావాద ప్రమాణాలకు అనుగుణంగా తరచుగా జరగవు. ఇటువంటి పరిస్థితులకు వేరే అంశాలు పరిగణనలోనికి తీసుకోవాల్సి వుంటుంది. ఈ అంశాల గూర్చి ఈ మార్గదర్శక సూత్రాలు స్పష్టంగా ప్రస్తావించకపోయినా ఆయా సందర్భాల్లో ఇవికూడా ఉపయోగకరమైన మార్గదర్శనం ఇస్తాయి. అంతర్జాతీయ మానవహక్కుల చట్టపు, అంతర్జాతీయ మానవతావాదచట్టపు తీవ్ర ఉల్లంఘనల బాధితుల పరిష్కారం, పరిహారపు హక్కులపై ప్రాథమిక సూత్రాలు, మార్గదర్శకాలు, అంతర్గత విస్థాపనపై మార్గదర్శక సూత్రాలు, శరణార్థులు, నిర్వాసితుల ఆస్తి అవాసాల పూర్వస్థితీకరణ పై సూత్రాలు ఈ సందర్భంలో వర్తిస్తాయి.

10. నిర్బంధ తొలగింపులు ఏయే సందర్భాల్లో జరుగుతాయో గుర్తిస్తూ, ఈ మార్గదర్శకాలు అభివృద్ధి సంబంధిత తొలగింపుల ద్వారా ప్రస్తుతం అమలవుతున్న అంతర్జాతీయ మానవ హక్కులకు ఉల్లంఘనలు జరుగకుండా తద్వారా అవి “నిర్బంధ తొలగింపు” ల నిర్వచనంలోనికి రాకుండా ప్రభుత్వాలు ఏయే చర్యలు, విధానాలు పాటించాలో చెబుతాయి. నిర్బంధ తొలగింపులు జరుగకుండా ఉండేందుకు, నివారణకు సాధ్యం కానపుడు మానవ హక్కుల ఉల్లంఘనలకు గురి అయిన వారికి సరైన పరిష్కార మార్గాలు అందించేందుకు కావలసిన విధానాలు, శాసనాలు, ప్రక్రియలు, నివారకచర్యలు రూపొందించడంలో ప్రభుత్వాలకు, ఏజెన్సీలకు ఒక ఆచరణయోగ్యమైన సాధనం అందించడం ఈ మార్గదర్శకాల లక్ష్యం.

## 2. సాధారణ విధులు

### ఎ.బాధ్యులు – విధుల స్వభావం

11. నిర్బంధ తొలగింపులను అమలు చేయడంలో, అనుమతించడంలో, డిమాండు చేయడంలో, ప్రతిపాదించడంలో, ప్రారంభించడంలో, క్షమించడంలో లేదా వాటితో రాజీ పడడంలో వివిధ నిర్దిష్ట సంస్థలకు, వ్యక్తులకు ప్రమేయమున్నప్పటికీ ఈ మార్గదర్శకాల్లో ప్రతిఫలించిన విధంగా వివిధ ఒప్పందాల్లో, అంతర్జాతీయ చట్టాల్లో పొందుపరచిన హక్కులను గౌరవించే విధంగా మానవ హక్కులను, మానవీయ

సూత్రాలను వర్తింపజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అయితే, ప్రాజెక్టు మేనేజర్లు, సిబ్బంది, అంతర్జాతీయ సంస్థలు, కార్పొరేషన్లు, భూస్వాముల వంటివారిని ఈ బాధ్యతనుండి తప్పించినట్టు దీని అర్థంకాదు.

12. అంతర్జాతీయ చట్టంక్రింద, అన్ని మానవ హక్కులను ప్రాథమిక స్వేచ్ఛలను గౌరవించడం, పరిరక్షించడం, నెరవేర్చడం రాజ్యాల విధుల క్రిందకే వస్తాయి. దీనర్థం, రాజ్యాలు: దేశీయంగానూ, తమ భూభాగం వెలుపల మానవ హక్కులను ఉల్లంఘించరాదు; రాజ్యాల న్యాయపరిధిలో, నియంత్రణలో వున్న ఇతర వ్యక్తులు, సంస్థలు ఇతరుల మానవహక్కులను ఉల్లంఘించకుండా చూడాలి; మానవహక్కులను సమర్థించడానికి, హక్కుల ఉల్లంఘనకు గురి అయిన వారికి సహాయం అందించడానికి నివారక, పరిష్కార చర్యలు తీసుకోవాలి. ఈ విధులు నిరంతరాయంగా, ఏకకాలమందు వర్తిస్తాయి. చర్యల్లో హెచ్చుతగ్గులను సూచించవు.

## బి. మౌలిక మానవ హక్కుల సూత్రాలు

13. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం ప్రకారం, సముచిత జీవన ప్రమాణ హక్కులో భాగం ప్రతి ఒక్కరికీ సముచిత ఆవాస హక్కు ఉంటుంది. గోప్యత, కుటుంబం, ఇల్లు వంటి విషయాల్లో అనియతమైన, చట్ట వ్యతిరేకమయిన జోక్యానికి వ్యతిరేకంగా రక్షణ పొందే హక్కు, చట్టబద్ధమైన అనుభవ భద్రత, సముచిత ఆవాసహక్కులో మిళితమై ఉంటాయి.

14. అంతర్జాతీయ చట్టం ప్రకారం, నిర్బంధ తొలగింపుల నుండి రక్షణ కల్పించడం, సముచిత ఆవాస హక్కును, అనుభవ హక్కు భద్రతను కల్పించడం రాజ్యాల బాధ్యత. ఈ హక్కులను పరిరక్షించడంలో జాతి, రంగు, లింగం, భాష, మతం, విశ్వాసం, రాజకీయపరమైన లేక ఇతర అభిప్రాయం, జాతీయత, తెగ, సామాజికవర్గం, చట్టపరమైన, సామాజిక హోదా, వయస్సు, వైకల్యం, ఆస్తి, పుట్టుక వంటి అంశాల ప్రాతిపదికపై ఎటువంటి వివక్షా చూపరాదు.

15. నిర్బంధ తొలగింపులనుండి రక్షణలో, సముచిత ఆవాస, అనుభవ హక్కు భద్రతలో ఈ మార్గదర్శకాల్లో చూపిన విధంగా స్త్రీ, పురుషులు సమాన హక్కు పొందేలా ప్రభుత్వం చూడాలి.

16. అందరు వ్యక్తులకూ, వర్గాలకూ, సమూహాలకూ పునఃస్థిరీకరణ హక్కు ఉంటుంది. సమాన విలువ కలిగిన లేదా ఇంకా మెరుగైన ప్రత్యామ్నాయ భూమి పొందే హక్కు, ఈ క్రింది లక్షణాలతో సముచితత్వం పొందే ఆవాసం పొందే హక్కు ఈ పునః స్థిరీకరణ హక్కు క్రిందకి వస్తాయి. సముచిత ఆవాసానికి ఈ క్రింది లక్షణాలుండాలి. అందుబాటులో ఉండడం, భరించగలిగే స్తోమత, నివాసయోగ్యత, అనుభవ హక్కు భద్రత, సాంస్కృతిక రక్షణ, సరిపడే ప్రాంతం, ఆరోగ్యం విద్య వంటి సేవలు అందుబాటులో ఉండడం.[సి]

17. నిర్బంధ తొలగింపులకు వ్యతిరేకంగా రక్షణ పొందే తన హక్కుకు ఉల్లంఘన జరిగిందని గానీ, జరిగే ప్రమాదముందనిగానీ చెప్పే వ్యక్తికి తగిన చట్టపరమైన, సమర్ధవంతమైన, సముచితమైన పరిష్కార మార్గాలు అందుబాటులో ఉండేట్లు ప్రభుత్వాలు చూడాలి.

18. నిర్బంధ తొలగింపుల నుండి వాస్తవికమైన, చట్టపరమైన రక్షణకు సంబంధించి ప్రయత్నపూర్వకంగా ఎటువంటి ప్రగతినిరోధక చర్యలకు ప్రభుత్వాలు పూనుకొనరాదు.

19. ప్రభావిత జనాభా యొక్క తెగ, మత, జాతిపరమైన రూపురేఖలు మార్చివేసే అనియత విస్థాపన కూడా నిర్బంధ తొలగింపుల నిషేధం క్రిందకు వస్తుందని ప్రభుత్వాలు గుర్తించాలి.

20. అంతర్జాతీయ అభివృద్ధి సహాయాన్ని పొందడంలో, అందించడంలో సహా రాజ్యాలు తమ అంతర్జాతీయ విధానాలను, కార్యకలాపాలను రూపొందించడంలో, అమలు చేయడంలో తమ మానవ హక్కుల విధులకు అనుగుణంగా వర్తించాలి.

### సి. ప్రభుత్వ విధుల అమలు

21. అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే తొలగింపులు జరిగేలా ప్రభుత్వాలు  చూడాలి. తొలగింపులు అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అనేక మానవ హక్కులపై ప్రతికూల ప్రభావం చూపే కారణం చేత వాటికి పూర్తి సమర్ధనీయత అవసరం. ఏ

సి. 1991 లో సముచిత ఆవాస హక్కుపై ఆమోదించిన జనరల్ కామెంట్ 4ను చూడండి.

తొలగింపుకైనా (ఎ) చట్టబద్ధత ఉండాలి; (బి) అంతర్జాతీయ మానవ హక్కుల చట్టానికి అనుగుణంగా జరగాలి; (సి) సార్వజనీన సంక్షేమం దృష్ట్యా మాత్రమే జరగాలి[డి]. (డి) హేతుబద్ధంగానూ, కావలసినంత మేరకే జరగాలి; (ఇ) న్యాయమైన, పూర్తి నష్టపరిహారం, పునరావాసం కల్పించేలా క్రమబద్ధీకరింపబడాలి; (ఎఫ్) ఈ ప్రస్తుత మార్గదర్శకాలకు అనుగుణంగా జరగాలి. జాతీయ చట్టం క్రింద వారి ఆవాసాలకు, ఆస్తికి పట్టా ఉన్నా, లేకున్నా, ప్రభావిత వ్యక్తులకు, వర్గాలకు అందరికీ ఈ మార్గదర్శకాల్లో పొందుపరచిన రక్షణ వర్తిస్తుంది.

22. తమ అంతర్జాతీయ మానవ హక్కుల విధులకు అనుగుణంగా లేని తొలగింపుల అమలును నిషేధించే చట్టపరమైన, విధానపరమైన చర్యలను ప్రభుత్వం అనుసరించాలి. ఆవాసాలు, భూమి తమవని వాదించడంగానీ, స్వాధీనం చేసుకోవడంగానీ – ముఖ్యంగా ఈ చర్యలు మానవ హక్కులకు దోహదం చేయనపుడు – సాధ్యమైనంత వరకూ ప్రభుత్వాలు చేయరాదు. ఉదాహరణకు, బలహీన వ్యక్తుల, వర్గాల, సమూహాల లబ్ధికోసం భూసంస్కరణలకు పునఃపంపిణీ చర్యలు చేపట్టినపుడు తొలగింపును సమర్థనీయంగా పరిగణించవచ్చు. సంబంధిత చట్టానికి, అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలకు పూర్తిగా అనుగుణంగా లేని విధంగా తొలగింపులు సాగించే ఏ ప్రభుత్వ, ప్రైవేటు, వ్యక్తులపైనా అయినా, సంస్థలపైనా అయినా తగిన సివిల్, క్రిమినల్ శిక్షలను రాజ్యాలు అమలు చేయాలి. నిర్బంధ తొలగింపులకు గురైన, గురయ్యే ప్రమాదమున్న లేదా వాటికి వ్యతిరేకంగా పోరాడే వారికి తగిన సమర్థవంతమైనా చట్టపరమైన, ఇతరమైన పరిష్కారాలు లభించేలా రాజ్యాలు చూడాలి.

23. అందరూ సమానంగా సముచిత ఆవాసహక్కు అనుభవించేలా తమకు అందుబాటులో ఉన్న వనరులన్నిటినీ ఉపయోగించి రాజ్యాలు చర్యలు తీసుకోవాలి. అమలులో ఉన్న అంతర్జాతీయ మానవహక్కుల ప్రమాణాలకు విరుద్ధంగా జరిగే తొలగింపుల

డి. ఈ ప్రస్తుత మార్గదర్శకాల్లో, సార్వజనీన సంక్షేమం పెంపొందించడం అంటే ప్రభుత్వాలు తమ అంతర్జాతీయ మానవహక్కుల విధులకు, ముఖ్యంగా అత్యంత బలహీనుల మానవ హక్కులు పరిరక్షించడానికి, అనుగుణంగా తీసుకునే చర్యలు.

నుండి వ్యక్తులను, వర్గాలను, సమూహాలను పరిరక్షించడానికి తగిన చట్టపరమైన, విధానపరమైన చర్యలను అనుసరించడం రాజ్యాల తక్షణ విధి.[ఇ]

24. చట్టపరమైన, లేదా ఇతర విధమైన ఏ వివక్షా సముచిత ఆవాస హక్కు అనుభవం పై ప్రతికూల ప్రభావం చూపకుండా సంబంధిత జాతీయ చట్టాలు, విధానాలు అంతర్జాతీయ మానవ హక్కుల వ్యవస్థలకు అనుగుణంగా ఉండేట్లు చూసేందుకు రాజ్యాలు వాటి సమగ్ర సమీక్షలు నిర్వహించాలి. ప్రజాసేవలు, వారసత్వం, సాంస్కృతిక ఆచారాలు, ప్రైవేటీకరణ నిర్బంధ తొలగింపులకు దారితీయకుండా ఉండేటట్టు ఆ అంశాన్ని ప్రస్తు చట్టాలు, నిబంధనలు, విధానాలు పట్టించుకొనేటట్టుగా అలాంటి సమగ్ర సమీక్షలు జరగాలి.[ఎఫ్]

25. తమ న్యాయపరిధిలో ఉన్న వ్యక్తులందరికీ నిర్బంధ తొలగింపుల నుండి గరిష్టస్థాయి చట్టపరమైన రక్షణ కల్పించేందుకు వీలుగా, ప్రస్తుతం అటువంటి రక్షణలేని వ్యక్తులు, ఇళ్ళు, సమూహాలను – తమ ఇళ్ళకు, భూములకు పట్టాలు లేని వారితో సహితంగా – అనుభవ హక్కు భద్రత కల్పించే చర్యలు రాజ్యాలు తక్షణం చేపట్టాలి.

26. సముచిత ఆవాస హక్కును స్త్రీ పురుషులు సమానంగా అనుభవించేలా రాజ్యాలు చూడాలి. ఇందుకు అనుగుణంగా, నిర్బంధ తొలగింపులనుండి మహిళలను రక్షించేందుకు రాజ్యాలు ప్రత్యేక చర్యలు ఆమోదించి అమలు జరపాలి. మహిళలందరూ ఆవాసాలకు, భూములకు పట్టాలు పొందేలా ఈ చర్యలు చూడాలి.

27. వాణిజ్యం, పెట్టుబడి, అభివృద్ధి సహాయం, బహుళపాక్షిక వేదికలు, సంస్థలలో భాగస్వామ్యం వంటి తమ అంతర్జాతీయ సంబంధాల్లో విధ్యుక్తమైన మానవహక్కుల ప్రమాణాలు పెనవేసుకుని ఉండేలా రాజ్యాలు చూడాలి. అంతర్జాతీయ సహకారంలో[జి] దాతలుగానైనా, లబ్ధిదారులుగానైనా రాజ్యాలు తమ మానవహక్కుల విధులను

---

ఇ. రాజ్యాల విధుల స్వభావంపై CESER, 1990లో ఆమోదించి జనరల్ కమెంట్ నెం.3 చూడండి.

ఎఫ్. సముచిత జీవన ప్రమాణ హక్కులో భాగం సముచిత ఆవాస హక్కుపై మానవ హక్కుల కమిషన్ ప్రత్యేక నివేదకుల 2002 నివేదికలో ఆవాసాలు, వివక్షపై పొందుపరచిన మార్గదర్శక సూత్రాలను చూడండి (E/CN.4/2002/59).

నిర్వర్తించాలి. తాము సభ్యులుగా ఉండే అంతర్జాతీయ సంస్థలు నిర్బంధ తొలగింపులకు, అంటే అంతర్జాతీయ చట్టానికి, ఈ ప్రస్తుత మార్గదర్శకాలకు అనుగుణంగా లేని తొలగింపులుకు, దారితీసే ఏ పథకాన్నీ ప్రోత్సహించడంగానీ, అమలు చేయడం గానీ చేయకుండా రాజ్యాలు చూడాలి.

## డి.నివారక వ్యూహాలు, విధానాలు, కార్యక్రమాలు

28. నిర్బంధ తొలగింపులు, తదనంతరం పరిణామాల నుండి వ్యక్తుల్ని, వర్గాలను, సమూహాలను సమర్థవంతంగా రక్షించడానికి తగిన వ్యూహాలను, విధానాలను, కార్యక్రమాలను వీలైనంతమేరకు రాజ్యాలు అనుసరించాలి.

29. సంబంధిత వ్యూహాలు, విధానాలు, కార్యక్రమాలు అంతర్జాతీయ మానవహక్కుల సూత్రాలతో సరిపోలుతున్నాయో లేదో చూడడానికి రాజ్యాలు సమగ్ర సమీక్షలు నిర్వహించాలి. మహిళలను, బడుగువర్గాలను ప్రతికూలంగా ప్రభావితం చేసే అసమానతలను కొనసాగించే లేదా పెంచే వ్యవస్థలను నిర్మూలించడానికి అటువంటి సమీక్షలు పాటుబడాలి. విధానాలు, కార్యక్రమాలు వివక్షాపూరితంగా రూపొంద కుండా, అమలుకాకుండా, పట్టణగ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పేదరికంలో బతుకుతున్న వారిని మరింతగా అంచుల్లోకి నెట్టకుండా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

30. నిర్బంధ తొలగింపుల వెనుకనున్న భూ స్పెక్యులేషన్, రియల్ఎస్టేట్ వంటి కారణాలను నిర్మూలించడానికి తగిన నిర్దిష్ట నివారక చర్యల్ని రాజ్యం చేపట్టాలి. ఆవాస, కౌలుదారీ మార్కెట్ల పనితీరును, నియంత్రణను రాజ్యాలు సమీక్షించి, అల్పాదాయ, ఇతర బడుగువర్గాలు నిర్బంధ తొలగింపుకు గురయ్యే అవకాశాలు మార్కెట్ శక్తులు పెంచకుండా అవసరమైనపుడు ప్రభుత్వాలు  జోక్యం చేసుకోవాలి. ఆవాసాలు, భూముల ధరలు పెరిగినపుడు, నివాసితులు వదిలిపోవాలని, వారిని సముచిత

---

జి. సార్వత్రిక మానవ హక్కుల ప్రకటనలో ఆర్టికల్ 22; ఐరాస చార్టర్‌లో ఆర్టికల్స్ 55,56; ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులపై అంతర్జాతీయ ఒడంబడికలో ఆర్టికల్ 2లోని 1,11,15,22,23 పేరాలు; బాలల హక్కులపకై ఒప్పందం ఆర్టికల్ 23, పేరాలు 4,28,3 లలో ప్రకటించిన విధంగా.

ఆవాసం భూములనుండి దూరం చేసే భౌతిక, ఆర్థిక ఒత్తిళ్ళకు వ్యతిరేకంగా రాజ్యాలు తగినంత రక్షణ కల్పించాలి.

31. వృద్ధులు, పిల్లలు, వికలాంగుల వంటి బలహీన వర్గాలకు ఆవాస, భూకేటాయింపుల్లో ప్రాధాన్యత నివ్వాలి.

32. విస్థాపనను తగ్గించే వ్యూహాలపై రాజ్యాలు ప్రధానంగా దృష్టి సారించాలి. అభివృద్ధి సంబంధిత తొలగింపులు, విస్థాపనకు దారితీసే ఏ ప్రాజెక్టునైనా ప్రారంభించే ముందు సమగ్రమైన, సంపూర్ణమైన ప్రభావ నిర్ధారణ (impact assessment) నిర్వహించాలి. దీనిద్వారా ఆ ప్రాజెక్టువల్ల ప్రభావితమయ్యే వ్యక్తులు, వర్గాలు, సమూహాల మానవ హక్కులను, నిర్బంధ తొలగింపుల నుండి రక్షణ పొందే హక్కును పూర్తిగా సంరక్షించేందుకు పూనుకోవాలి. నష్టాన్ని తగ్గించే ప్రత్యామ్నాయాలు, వ్యూహాల అన్వేషణ "తొలగింపు ప్రభావ" నిర్ధారణలో భాగం కావాలి.

33. మహిళలు, పిల్లలు, వృద్ధులు, సమాజంలోని వివిధ బడుగు వర్గాలపై నిర్బంధ తొలగింపులు భిన్నంగా చూపే ప్రభావాన్ని ఈ ప్రభావ నిర్ధారణలు పరిగణనలోనికి తీసుకోవాలి. ఈ భిన్న ప్రభావాలను తగు విధంగా గుర్తించి చర్చించడానికి వీలుగా ప్రభావ నిర్ధారణలన్నీ విశద సమాచార సేకరణ ప్రాతిపదికపై జరగాలి.

34. అభివృద్ధి పథకాలను రూపొందించడంలో, నిర్వహించడంలో, అమలు చేయడంలో పాలుపంచుకునే న్యాయవాదులు, చట్టాన్ని అమలు చేసే అధికారులు, పట్టణ ప్రాంతీయ ప్రణాళికావేత్తలు, ఇతర సిబ్బంది వంటి సంబంధిత వృత్తి నిపుణులకు అంతర్జాతీయ మానవహక్కుల నియమాల అమలులో తగినంత శిక్షణ తప్పనిసరిగా చేసి ఆ శిక్షణను అందించాలి. మహిళల ప్రత్యేక సమస్యలు, భూ ఆవాసాలకు సంబంధించి వారి అవసరాలను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని మహిళల హక్కులపై శిక్షణ దీనిలో భాగం కావాలి.

35. నిర్బంధ తొలగింపుల నుండి రక్షణకు సంబంధించి తగినంత మానవహక్కుల, చట్టాల, విధానాల సమాచారాన్ని రాజ్యాలు ప్రచారం చేయాలి. సరైన సమయంలో సరైన సమాచారం నిర్బంధ తొలగింపులకు గురయ్యే అవకాశమున్న వర్గాలకు సాంస్కృతికంగా సరైన మార్గాల్లో, పద్ధతుల్లో, చేరవేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి.

36. వారి వ్యాజ్యం (కేసు) ఏదైనా జాతీయ, ప్రాంతీయ లేదా అంతర్జాతీయ న్యాయస్థానంలో విచారణలో ఉన్న సమయంలో ఆ వ్యక్తులు, వర్గాలు, సమూహాలు తొలగింపుల నుండి రక్షణ పొందేలా ప్రభుత్వాలు చూడాలి.

## 3. తొలగింపులకు ముందు

37. పట్టణ, గ్రామీణ ప్రణాళిక, అభివృద్ధిక్రమాలు ప్రభావిత ప్రజలందరినీ భాగస్వాము లను చేసుకొని, ఈ క్రింది అంశాలను కలిగివుండాలి: (ఎ) తొలగింపులు ప్రతిపా దిస్తున్నామనీ, ప్రతిపాదిత ప్రణాళికలు, ప్రత్యామ్నాయాలపై బహిరంగ విచారణ ఉంటుందనీ ప్రభావితమయ్యే వ్యక్తులందరికీ తగు విధమైన నోటీసులు పంపాలి. (బి) భూ రికార్డులు, బడుగువర్గాల సంరక్షణకు చేపట్టే చర్యల్లో భాగంగా ప్రతిపాదించే సమగ్ర పునరావాస ప్రణాళికలు వంటి సంబంధిత సమాచారాన్ని ముందుగానే అధికారులు బహుళ ప్రచారంలో పెట్టాలి. (సి) ప్రతిపాదిత ప్రణాళికపై బహిరంగ సమీక్షకు, వ్యాఖ్యలకు, అభ్యంతరాలకు తగినంత వ్యవధి ఇవ్వాలి. (డి) ప్రభావిత ప్రజలకు వారి హక్కులు, ప్రత్యామ్నాయాలపై చట్టపరమైన, సాంకేతికపరమైన, ఇతరవిధాల సలహాలు పొందడానికి తగిన అవకాశాలిచ్చి ఆ దిశగా చర్యలు చేపట్టాలి. (ఇ) ప్రభావిత వ్యక్తులకు, వారి తరపున వాదించే వారికి తొలగింపు నిర్ణయాన్ని సవాలు చేయడానికి, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేయడానికి, వారి కోర్కెల్ని, అభివృద్ధి ప్రాధాన్యతల్ని ప్రకటించడానికి అవకాశం కల్పించే విధంగా బహిరంగ విచారణ నిర్వహించాలి.

38. తొలగింపులకు అన్ని వీలైన ప్రత్యామ్నాయాలనూ వాజ్యాలు క్షుణ్ణంగా పరిశీలించాలి. మహిళలు, ఆదివాసులు, వికలాంగుల వంటి ప్రభావితమయ్యే అవకాశమున్న వర్గాలకు, వ్యక్తులకు, వారి తరపున పనిచేసేవారికి మొత్తం క్రమంలో సంబంధిత సమాచారం పొందే హక్కు, సంపూర్ణంగా సంప్రదింపులు జరిపే హక్కు, భాగస్వాము లయే హక్కు, అధికారులు పరిగణనలోనికి తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయాలు ప్రతిపాదించే హక్కు వుంటాయి. సంబంధిత పక్షాల మధ్య ఏదైనా ప్రతిపాదిత ప్రత్యామ్నాయంపై ట్రిబ్యునల్, ఓంబడ్స్ పర్సన్ వంటి రాజ్యాంగాధికారం కలిగిన స్వతంత్ర వ్యవస్థ మధ్యవర్తిత్వం వహించడం గానీ, నిర్ణయం తీసుకోవడం గానీ చేయవచ్చు.

39. ప్రణాళికాక్రమాల్లో, చర్చలు, సంప్రదింపుల అవకాశాన్ని మహిళలు, బలహీన వర్గాలు మొదలైన ప్రభావిత ప్రజలందరికీ కలుగజేయాలి. అవసరమైతే ఇందుకు ప్రత్యేకచర్యలను, విధి విధానాలను ఆమోదించాలి.

40. తొలగింపుల నిర్ణయానికి ముందు, తొలగింపు అనివార్యమని, సార్వజనీన సంక్షేమాన్ని సంరక్షించే అంతర్జాతీయ మానవ హక్కుల విధులకు అనుగుణంగా జరుగుతున్నదని అధికారులు నిరూపించాలి.

41. తొలగింపులకు సంబంధించిన ఏ నిర్ణయమైనా స్థానిక భాషలో లిఖితపూర్వకంగా సంబంధిత వ్యక్తులందరికి చాలా ముందుగా తెలియచేయాలి. తొలగింపు నోటీసులో ఈ క్రింది అంశాలతో కూడిన వివరమైన అంశాలు ఉండాలి: (ఎ) హేతుబద్ధమైన ప్రత్యామ్నాయాలు లేకపోవడం; (బి) ప్రతిపాదిత ప్రత్యామ్నాయపు పూర్తి వివరాలు; (సి) వేరే ప్రత్యామ్నాయాలు లేని పక్షంలో తొలగింపుల దుష్పరిణామాలు తగ్గించేందుకు తీసుకున్నా, తీసుకొనబోయే అన్ని చర్యలు అన్ని అంతిమ నిర్ణయాలూ పాలనాపరమైన, న్యాయపరమైన సమీక్షకు లోబడి ఉండాలి. ప్రభావిత పక్షాలన్నింటికీ సకాలంలో న్యాయసలహా, అవసరమైతే ఉచితంగా, అందే పూచీ ఇవ్వాలి.

42. తొలగింపుల గురయ్యేవారు తాము నష్టపోయే అవకాశమున్న ఆస్తులు, పెట్టుబడులు, ఇతర వస్తువుల విలువ నిర్ధారించుకునేందుకు వాటి చిట్టా తయారు చేసుకొనే వ్యవధి, అవకాశం తొలగింపు సమయానికి ముందుగా నోటీసు ఇవ్వాలి. నష్టపరిహారాల కోసం తమ ద్రవ్యేతర నష్టాన్ని కూడా లెక్క వేసుకునే అవకాశాన్ని తొలగింపులకు గురయ్యే వారికివ్వాలి.

43. తొలగింపులు వ్యక్తుల్ని నిరాశ్రయుల్ని చేయరాదు. ఇతర మానవ హక్కుల ఉల్లంఘనలకు గురి చేయరాదు. ఆయా పరిస్థితులను బట్టి ప్రత్యామ్నాయ సముచిత ఆవాసం, పునఃస్థిరీకరణ లేదా సారవంతమైన భూమి ముఖ్యంగా తమకు తాము సహాయం చేసుకోలేని స్థితిలో వున్నవారికి, అందేలా తమకున్న వనరుల్లో ప్రభుత్వాలు అన్నిరకాల చర్యలకు ఏర్పాట్లు చేయాలి. వారి మౌలిక నివాస ప్రాంతానికి, ఉపాధి మూలానికి సాధ్యమయినంత దగ్గరలో ప్రత్యామ్నాయ ఆవాసం ఉండేటట్లు చూడాలి.

44. ఇళ్ళ నిర్మాణం, నీరు, విధ్యుచ్ఛక్తి, పారిశుద్ధ్యం, పాఠశాలలు, రోడ్లు, భూమి, స్థలాల

కేటాయింపు వంటి పునరావాస ఏర్పాట్లన్నీ ఈ మార్గదర్శకాలకు, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మానవ హక్కుల సూత్రాలకు అనుగుణంగా ఉండి, తొలగింపులకు గురయ్యే వారిని వారి మొదటి నివాసాల నుండి తరలించే లోపే పూర్తి కావాలి.

## 4. తొలగింపుల క్రమంలో

45. తొలగింపులు జరిగే సమయంలో ఆ స్థలంలో ప్రభుత్వాధికారులు తప్పనిసరిగా ఉండాలనేది మానవ హక్కుల ప్రమాణాలను గౌరవించడంలో భాగం. ప్రభుత్వాధికారులు, తొలగింపును అమలు చేసే వారి ప్రతినిధులు, వ్యక్తులు తొలగింపుకు గురవుతున్నవారికి తమని తాము పరిచయం చేసుకుని, తొలగింపు చర్యకున్న సాధికారతను లాంఛనంగా తెలియజేయాలి.

46. తొలగింపులు సాగించే సమయంలో పారదర్శకత, అంతర్జాతీయ మానవ హక్కుల సూత్రాలతో అనుగుణ్యత ఉండేలా చూసేందుకై ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో తటస్థ పరిశీలకులను వారు కోరిన పక్షంలో అనుమతించాలి.

47. ప్రభావిత ప్రజల గౌరవానికి, ప్రాణ, భద్రత మానవ హక్కులకు భంగం కలిగే రీతిలో తొలగింపులు జరుగరాదు. తొలగింపులు జరిగే క్రమంలో మహిళలు లైంగికపరమైన హింసకు, వివక్షకు గురి కాకుండా, పిల్లల మానవ హక్కులు కాపాడబడేలా రాజ్యాలు చర్యలు తీసుకోవాలి.

48. చట్టబద్ధమైన ఏ బలప్రయోగమైనా ఆవశ్యకత, అనుపాతత్వ సూత్రాలను, చట్టాన్ని అమలుచేసే అధికారులచే బలప్రయోగం, మారణాయుధాల ప్రయోగం పై ప్రాథమిక సూత్రాలను, అంతర్జాతీయచట్టప్రయోగం, మానవ హక్కుల ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ఏదేని జాతీయ, స్థానిక ప్రవర్తనా నియమావళిని గౌరవించి తీరాలి.

49. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో, రాత్రివేళల్లో, పండుగలు, మతపరమైన సెలవురోజుల్లో, ఎన్నికల ముందు, పాఠశాలల పరీక్షల సమయంలో, పరీక్షల ముందు తొలగింపులు జరుగరాదు.

50. ఎవరూ ముఖ్యంగా మహిళలు, పిల్లలు, ఏ హింసాత్మక చర్యలకూ, దాడులకూ

గురికాకుండా, కూల్చివేతలు, దహనాలు వంటి ప్రయత్న పూర్వక వినాశనం, నిర్లక్ష్యం లేదా ఇతర మూకుమ్మడి శిక్షా రూపాల కారణంగా అనియతంగా తమ ఆస్తి పాస్తులు కోల్పోకుండా రాజ్యాలూ, వాటి ప్రతినిధులు చర్యలు తీసుకోవాలి. అనుకోకుండా వదిలివెళ్ళిన ఆస్తులు, వస్తువులు విధ్వంసం కాకుండా, అన్యాయంగా, అనియతంగా అన్యాక్రాంతం కాకుండా రక్షించాలి.

51. తొలగింపులకు గురయ్యేవారు తమ ఇళ్ళను, ఇతర నిర్మాణాలను తామే కూల్చివేయాలని అధికారులు గానీ వారిప్రతినిధులు గానీ బలవంతం చేయరాదు. అయితే తమ వస్తువులను, నిర్మాణ సామాగ్రిని పదిలం చేసుకొనేందుకు వీలుగా వారికి అటువంటి అవకాశం ఇవ్వవచ్చు.

## 5. తొలగింపు తరువాత: తక్షణ సహాయం, తరలింపు

52. న్యాయమైన నష్ట పరిహారం, తగినంత నివాస వసతి, వీలైన సమయంలో పూర్వస్థితీకరణ అందించవలసిన బాధ్యత వున్న ప్రభుత్వం లేక ఇతర సంస్థలు అత్యంత అసాధారణ పరిస్థితులలో తప్ప తొలగింపులు జరిగిన వెంటనే అవన్నీ కల్పించాలి. అయితే పరిస్థితులతో సంబంధం లేకుండా, వివక్ష చూపకుండా, సంబంధిత అధికారులు తొలగింపులకు గురైన వ్యక్తులకు, వర్గాలకు, ముఖ్యంగా తమ బాగోగులు తాము చూసుకోలేని స్థితిలో ఉన్నవారికి, కనీసంగా ఈ క్రింది సౌకర్యాలు భద్రతతో పాటు కల్పించాలి: (ఎ) ఆహారం, త్రాగునీరు, పారిశుద్ధ్యం; (బి) కనీస నివాస సదుపాయం, ఆవాసం; (సి) తగిన దుస్తులు; (డి) అత్యవసర వైద్యసేవలు; (ఇ) ఉపాధి వనరులు; (ఎఫ్) పశువులకు మేత, ఇది వరకు ఆధారపడిన ఉమ్మడి ఆస్తి వనరులను ఉపయోగించుకునే అవకాశం; (జి) పిల్లలకు విద్య, పిల్లల సంరక్షణకు సౌకర్యాలు. ఒకే ఉమ్మడి కుటుంబానికి, సమూహానికి చెందిన సభ్యులు తొలగింపుల వల్ల ఒకరికొకరు దూరం కాకుండా ప్రభుత్వాలు జాగ్రత్త వహించాలి.

53. అన్ని ప్రణాళికాక్రమాల్లోనూ, మౌలికసేవల, సరఫరాల పంపిణీలోనూ మహిళలు సమాన భాగస్వామ్యం వహించేలా ప్రత్యేక ప్రయత్నాలు చేయాలి.

54. గరిష్టంగా సాధ్యమయ్యే శారీరిక, మానసిక ఆరోగ్య ప్రమాణ మానవహక్కు పరిరక్షణ కోసం, తొలగింపులకు గురైన వ్యక్తుల్లో అనారోగ్యంగా ఉన్న, గాయపడ్డ వారందరికి,

వికలాంగులకూ వారికి అవసరమైన వైద్యసేవలు, శ్రద్ధ ఆచరణరీత్యా వీలైనంత పూర్తిగా, సాధ్యమైనంత తక్కువ జాప్యంతో, ఏ వైద్యేతర కారణాలతోనూ తేడా చూపకుండా అందించాలి. అవసరమైనపుడు, తొలగింపుకు గురైన వ్యక్తులకు మానసిక, సామాజిక సేవలు అందుబాటులో ఉంచాలి. ఈ క్రింది అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: (ఎ) మహిళల, పిల్లల ఆరోగ్య అవసరాలు. అవసరమైన చోట మహిళా వైద్య సేవకులను అందుబాటులో ఉంచాలి. పునరుత్పత్తి ఆరోగ్య సేవలు, లైంగికపరమైన, ఇతరదాడులకు గురైన బాధితులకు సలహాసేవలు అందుబాటులో ఉంచాలి, (బి) తొలగింపులవల్ల, వేరేచోటికి తరలించడంవల్ల ఎవరికైనా జరుగుతూ ఉన్న వైద్యంలో అంతరాయం కలుగకుండా చూడాలి, (సి) తరలించిన చోట ఎచ్ఐవి/ఎయిడ్స్ వంటి అంటువ్యాధులు ప్రబలకుండా నివారక చర్యలు తీసుకోవాలి.

55. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాన్ని అనుసరించి, తరలించిన చోట సముచిత ఆవాసానికి ఈ క్రింది సౌకర్యాలు ఉండాలి.[ఐ] (ఎ) అనుభవ హక్కు భద్రత; (బి) త్రాగునీరు, వంటకోసం, వెచ్చదనం కోసం, వెలుతురు కోసం ఇంధన సదుపాయం, పారిశుద్ధ్యం, పరిశుభ్రపరుచుకునే సదుపాయాలు, ఆహార నిల్వకు సదుపాయం, వ్యర్థపదార్థాల పరిష్కారానికి, మురుగునీటి పారుదలకు సదుపాయాలు, అత్యవసరసేవలు, అవసరమైనచోట ప్రాకృతిక, ఉమ్మడి వనరుల అందుబాటు; (సి) తాహతుకు తగిన ఆవాసం; (డి) తగినంత స్థలం కలిగి నివాసితులను చలి, తేమ, వేడిమి, వర్షం, గాలుల నుండి, ఆరోగ్యానికి హాని చేసే ఇతర ప్రమాదాల నుండి, నిర్మాణ ప్రమాదాలనుండి, వ్యాధి కారకాల నుండి రక్షించగలిగే నివాసయోగ్యమైన, నివాసితులకు భౌతిక భద్రత కల్పించే ఆవాసం; (ఇ) బడుగు వర్గాలకు అందుబాటులో ఉండడం; (ఎఫ్) ఉపాధి మార్గాలు, ఆరోగ్యసేవలు, పాఠశాలలు, శిశు సంరక్షణ కేంద్రాలు, ఇతర సామాజిక సౌకర్యాలు పట్టణ

ఐ. CESCR1991లో ఆమోదించిన సముచిత ఆవాసంపై జనరల్ కామెంట్ 4 చూడండి.సామాజిక, సాంస్కృతిక హక్కులపై అంతర్జాతీయ ఒడంబడికలో ఆర్టికల్ 2లోని 1,11,15,22,23 పేరాలు; బాలల హక్కులపకై ఒప్పందం ఆర్టికల్ 23, పేరాలు 4,28,3 లలో ప్రకటించిన విధంగా.

ప్రాంతాల్లోనైనా, గ్రామీణ ప్రాంతాల్లో నైనా అందుబాటులో ఉండడం; (జి) సాంస్కృతికంగా తగిన ఆవాసం. గృహభద్రత కోసం, సముచిత ఆవాసానికి ఈ క్రింది ముఖ్యలక్షణాలు కూడా ఉండాలి: గోప్యత, భద్రత; నిర్ణయాలు తీసుకోవడంలో భాగస్వామ్యం; హింస నుండి స్వేచ్ఛ; అనుభవించిన హక్కుల ఉల్లంఘనలకు పరిష్కార మార్గాలు అందుబాటులో ఉండడం.

56. ఈ ప్రస్తుత మార్గదర్శకాలతో పునఃస్థిరీకరణ అనుగుణ్యతను నిర్ధారించుకోవడానికి, ఏ పునఃస్థిరీకరణ సందర్భంలోనైనా ప్రభుత్వాలు ఈ క్రింది ప్రమాణాలు పాటించేలా జాగ్రత్త వహించాలి:

ఎ) ప్రస్తుత మార్గదర్శకాలతోనూ, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మానవ హక్కుల సూత్రాలతోనూ అనుగుణంగా ఉండే సమగ్ర పునఃస్థిరీకరణ విధానాన్ని రూపొందించనంతకాలం పునఃస్థిరీకరణ జరుగరాదు;

బి) మహిళలు, పిల్లలు, ఆదివాసులు, ఇతర బలహీన వర్గాల మానవహక్కులు, వారి ఆస్తి యాజమాన్య హక్కు, వనరులు అందుబాటులో ఉండే హక్కుతోసహితంగా, సమానంగా పరిరక్షింపబడేలా పునఃస్థిరీకరణ జరగాలి.

సి) పునఃస్థిరీకరణ ప్రతిపాదించేవారు, అమలుచేసే వారే పునఃస్థిరీకరణ ఖర్చులతో సహా అన్ని సంబంధిత ఖర్చులనూ భరించాలని చట్టం చేయాలి.

డి) మానవహక్కులకు సంబంధించినంతవరకూ ఏ ప్రభావిత వ్యక్తీ, వర్గం, సమూహం నష్టపోకూడదు. అలాగే తమ జీవన పరిస్థితులను నిరంతరం మెరుగుపరుచుకునే వారి హక్కు అతిక్రమణకు గురి కాకూడదు. ఇది పునః స్థిరీకరణ ప్రాంతంలో అది వరకే నివాసముంటున్న సమూహాలకు, నిర్బంధ తొలగింపులకు గురైన వ్యక్తులు, వర్గాలు, సమూహాలకూ సమానంగా వర్తిస్తుంది.

ఇ) పునరావాసానికి సంబంధించి ముందస్తుగా అన్ని విషయాలు తెలుసుకుని పూర్ణామోదం ఇచ్చే హక్కు ప్రభావిత వ్యక్తులు, వర్గాలు, సమూహాలకు తప్పనిసరిగా ఉండాలి. ప్రతిపాదిత స్థలంలో అన్ని అవసరమైన సౌకర్యాలనూ, సేవలను, ఆర్థిక అవకాశాలను రాజ్యం కల్పించాలి.

ఎఫ్) పనిచేసే ప్రదేశానికి, అత్యవసర సేవలకోసం చేయవలసిన ప్రయాణం, అందుకు పట్టే సమయం అల్పాదాయ కుటుంబాల ఆర్థికస్థోమతు పై భారం కాకూడదు.

జి) నివాసితుల మానసిక శారీరిక ఆరోగ్యంలో గరిష్టంగా సాధ్యమయ్యే ప్రమాణాల హక్కుకు ప్రమాదం కలిగించే కలుషిత భూమిపైనా, కాలుష్యమూలాల దగ్గరలోనూ పునరావాస స్థలాలుండరాదు.

హెచ్) అన్ని రాజ్య పథకాల, ప్రణాళికల, అమలు ప్రక్రియలకు సంబంధించిన సమాచారం, తొలగింపులు జరిగిన ఆవాసం లేదా స్థలం దేనికి ఉద్దేశించబడిందో దాని లబ్ధిదారులెవరో అన్న సమాచారంతో సహితంగా, ప్రభావిత వ్యక్తులు,వర్గాలు, సమూహాలకు అందజేయాలి. ఈ క్రమంలో ఆదివాసులు, అల్పసంఖ్యాక వర్గాలు, భూమిలేని వారు, మహిళలు, పిల్లలు ప్రాతినిధ్యం పొందేటట్లు, పాల్గొనేటట్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి;

ఐ) పునఃస్థిరీకరణ క్రమం మొత్తం ప్రభావిత వ్యక్తుల, వర్గాల, సమూహాలపూర్తి భాగస్వామ్యంతో జరగాలి. ముఖ్యంగా, ప్రభావిత వ్యక్తులు, వర్గాలు, సమూహాలు ప్రతిపాదించే ప్రత్యామ్నాయ ప్రణాళికలనన్నిటినీ ప్రభుత్వాలు పరిగణనలోనికి తీసుకోవాలి.

జె. సంపూర్ణంగా, న్యాయబద్ధంగా జరిగిన బహిరంగ విచారణలో ఒకవేళ పునః స్థిరీకరణ అవసరం ఉన్నదని తేలితే, పునఃస్థిరీకరణ తేదీకి కనీసం 90 రోజుల ముందు ప్రభావిత వ్యక్తులు, వర్గాలు, సమూహాలకు నోటీసు ఇవ్వాలి;

కె. బలప్రయోగం, హింస, భయపెట్టడం జరగకుండా పునఃస్థిరీకరణ సమయంలో గుర్తింపు పొందిన స్థానిక ప్రభుత్వాధికారులు, తటస్థ పరిశీలకులు అక్కడే ఉండాలి.

57. ఆవాసం, ఆహారం, నీరు, ఆరోగ్యం, విద్య, పని, వ్యక్తిగత భద్రత, గృహభద్రత, క్రూరమైన, అమానవీయమైన, కించపరిచే ప్రవర్తన నుండి స్వేచ్ఛ, గమనస్వేచ్ఛల మానవ హక్కులను మహిళలు, బలహీన వర్గాలు సమానంగా అనుభవించే అవకాశం కల్పించగల కార్యక్రమాలను పునరావాస విధానాల్లో పొందుపరచాలి.

58. తొలగింపు వల్ల ప్రభావితులైన వ్యక్తులు, వర్గాలు, సమూహాల మానవహక్కులకు, సముచిత ఆవాసహక్కును క్రమంగా నెరవేర్చుకునే వారి హక్కుకు, విఘాతం కలుగరాదు. పునరావాస స్థలాల్లో అదివరకే వుంటున్న సమూహాలకు కూడా ఇది సమానంగా వర్తిస్తుంది.

## 6. నిర్బంధ తొలగింపులకు పరిహారాలు

59. నిర్బంధ తొలగింపులకు గురయ్యే ప్రమాదమున్న లేదా గురయిన వ్యక్తులందరికి తక్షణ పరిహారం పొందే హక్కుంటుంది. న్యాయమైన విచారణ, న్యాయసలహా, సహాయం అందుబాటులో ఉండడం, తిరిగి ఇచ్చి వేయడం, పూర్వస్థితీకరణ, పునః స్థిరీకరణ, పునరావాసం, నష్ట పరిహారం తగిన పరిహారాల్లోకి వస్తాయి. ఇవి అంతర్జాతీయ మానవహక్కుల చట్టపు, అంతర్జాతీయ మానవతావాద చట్టపు తీవ్ర ఉల్లంఘనల బాధితుల పరిష్కారం, పరిహారపు హక్కులపై ప్రాథమిక సూత్రాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలి.

### ఎ. నష్ట పరిహారం

60 తొలగింపు అనివార్యమైనపుడు, సార్వజనీన సంక్షేమానికి అవసరమైనపుడు, వ్యక్తిగతమైన, వాస్తవమైన, వాస్తవేతరమైన ఆస్తి, వస్తువులు, ఆస్తి హక్కులు, ఆస్తి నుండి పొందే ప్రయోజనాలకు వాటిల్లే నష్టాలన్నిటికీ సమంజసమైనా న్యాయమైనా నష్టపరిహారాన్ని రాజ్యాలు అందించాలి. ఉల్లంఘన తీవ్రత, ప్రతి సంఘటనలో ప్రత్యేక పరిస్థితులను బట్టి ఆర్థికంగా అంచనా వేయగలిగిన ఏ నష్టానికైనా నష్ట పరిహారం ఇవ్వాలి. ఉదాహరణకు: ప్రాణ నష్టం, శరీర భాగం కోల్పోవడం; శారీరక, మానసిక హాని; ఉద్యోగం, విద్య, సామాజిక లాభాల వంటి అవకాశాలు కోల్పోవడం; భౌతిక నష్టాలు, సంపాదన, సంపాదించే శక్తి కోల్పోవడం; నైతిక నష్టం; న్యాయ సహాయం, నిపుణుల సహాయం, మందులు, వైద్య సేవలు, మానసిక, సామాజిక సేవలకయ్యే ఖర్చులు. భూమి, ఉమ్మడి ఆస్తి వనరుల రూపంలో ఇచ్చే నిజమైన నష్ట పరిహారానికి బదులుగా ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బురూపంలో నష్టపరిహారం ఈయరాదు. భూమి తీసుకున్న చోట, తొలగింపుకు గురైన వారికి గుణాత్మకంగా, పరిమాణంలో, విలువలో సమానమైనదైనా అంతకన్నా మెరుగైనదైనా భూమిని నష్టపరిహారంగా ఇవ్వాలి.

61. తొలగింపు క్రమంలో కోల్పోయిన లేక నష్టపోయిన తమ మొదటి నివాసం, భూమితో సహితంగా ప్రభావితమైన తమ ఆస్తులన్నిటి నష్టానికి, వాటిని పదిల పరచు కోవడానికి, వాటి రవాణాకి, తొలగింపులకు గురయిన వారికి ఆస్తి పట్టాలున్నా లేకున్నా నష్ట పరిహారం ఇవ్వాలి. ఒక్కొక్క కేసు యొక్క పూర్వాపరాలనూ పరిగణన లోనికి తీసుకుంటే మురికివాడల ఇళ్ళ వంటి అనిశ్చిత ఆస్తుల నష్టాలకు సంబంధించి నష్ట పరిహారం ఇవ్వడానికి వీలవుతుంది..

62. అన్ని నష్ట పరిహారం చెల్లింపుల్లో స్త్రీ పురుషులిద్దరినీ సమాన లబ్ధిదారులను చేయాలి. ఒంటరిస్త్రీలకు, వితంతువులకు స్వంతంగా నష్టపరిహారం పొందే హక్కు ఉంటుంది.

63. పునరావాస సహాయం లభించనంతమేరకు, ఆర్థిక నష్టపు అంచనా ఈ క్రింది వాటి నష్టాలను, ఖర్చులను పరిగణన లోనికి తీసుకోవాలి. ఉదాహరణకు స్థలాలు, ఇంటి నిర్మాణాలు; సామగ్రి; మౌలిక సదుపాయాలు; తాకట్టు లేదా ఇతర రుణ సంబంధ అపరాధ రుసుములు; మధ్యంతర ఆవాసం; అధికార యంత్రాంగ సంబంధమైన, న్యాయసంబంధమైన ఫీజు; ప్రత్యామ్నాయ ఆవాసం; కోల్పోయిన వేతనాలు, ఆదాయాలు; కోల్పోయిన విద్యావకాశాలు; ఆరోగ్య వైద్య సేవలు; (ముఖ్యంగా ఉపాధి మార్గం నుండి దూరంగా తరలించినప్పుడు) పునఃస్థిరీకరణ, రవాణా ఖర్చులు. ఇల్లు, భూమి కూడా జీవనోపాధివనరుగావుంటే వ్యాపార నష్టాల విలువ, సామగ్రి/జాబితా, పశు సంపద, భూమి, చెట్లు/పంటలు, కోల్పోయిన, తగ్గిపోయిన వేతనాలు/ఆదాయాన్ని, నష్ట నిర్ధారణ పరిగణనలోనికి తీసుకోవాలి.

## బి. పూర్వ స్థితీకరణ – తిరిగి వెళ్ళుట

64. అభివృద్ధి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో (పైన 8వ పేరాలో ప్రస్తావించిన వాటితోసహా) ముడిపడిన నిర్బంధ తొలగింపుల వెనుక పరిస్థితులు పూర్వ స్థితీకరణకు, బాధితులు తమ ఆవాసాలకు తిరిగి వెళ్ళడానికి అనుమతించవు. అయినప్పటికి పరిస్థితులు అనుకూలించినపుడు నిర్బంధ తొలగింపులకు గురయిన వ్యక్తులు, వర్గాలు, సమూహాల హక్కులకు ప్రాధాన్యత నివ్వాలి. అయితే వారి మౌలిక ఆవాసాలకు, భూములకు, ప్రాంతాలకు తిరిగి వెళ్ళమని వారి ఇష్టానికి వ్యతిరేకంగా ఒత్తిడి చేయరాదు.

65. తిరిగి వెళ్ళడం సాధ్యమయినపుడు లేదా ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా గుర్తైన పూర్వ స్థితీకరణ సాధ్యం కానపుడు, బాధితులు ఇచ్ఛాపూర్వకంగా క్షేమంగా, భద్రంగా, గౌరవప్రదంగా తమ ఆవాసాలకు, ఆవాసప్రాంతాలకు తిరిగి వెళ్ళే పరిస్థితులు, ఆర్థికపరమైన, ఇతర వనరులు సంబంధిత అధికారులు కల్పించాలి. తిరిగి వచ్చిన వ్యక్తుల పునరేకీకరణకు సంబంధిత అధికారులు వీలు కల్పించాలి. తిరిగి వచ్చే ప్రక్రియల ప్రణాళికలో, నిర్వహణలో ప్రభావిత వ్యక్తులు, వర్గాలు, సమూహాలు పూర్తిగా భాగస్వాములయేలా చూడాలి. పునరాగమన, పూర్వస్థితీకరణ ప్రక్రియల్లో మహిళలు సమానంగా, సమర్థవంతంగా పాలుపంచుకునేలా చేయడానికి ప్రత్యేక చర్యలు అవసరం కావచ్చు. మహిళల అప్రాధాన్యతకు, నిర్లక్ష్యానికి దోహదం చేసే వర్తమాన కుటుంబ, సమూహ, సంస్థాగత, పాలనాపరమైన, చట్టపరమైన, ఇతర రకాల జెండర్ పక్షపాతాలను అధిగమించేందుకు ఇది అవసరం.

66. తిరిగి వచ్చే వ్యక్తులు, వర్గాలు, సమూహాలు తాము వదిలి వెళ్ళిన ఆస్తిని, వస్తువులను, తొలగింపు వల్ల పోగొట్టుకున్న ఆస్తి, వస్తువులను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు వీలైనంతగా సహకరించడం సంబంధిత అధికారుల విధి, బాధ్యత.

67. తమనివాసాలకు తిరిగిరావడం, ఆస్తి సంపదలు తిరిగి పొందడం వీలు కాని పక్షంలో బాధితులు తగిన నష్ట పరిహారంగానీ, ఇతర పరిహారాలు గానీ పొందేలా సంబంధిత అధికారులు చూడాలి.

## సి. పునఃస్థిరీకరణ, పునరావాసం

68. తిరిగి వెళ్ళే హక్కుకు అందరూ ప్రాధాన్యత ఇవ్వవలసినా, కొన్ని పరిస్థితుల్లో (సార్వజనీన సంక్షేమం, రక్షణ, ఆరోగ్యం, మానవహక్కుల పరిరక్షణ నిర్దేశించిన చోట) నిర్దిష్ట వ్యక్తులు, వర్గాలు, సమూహాలను అభివృద్ధి సంబంధిత నిర్బంధ తొలగింపుల కారణంగా పునఃస్థిరీకరించవలసి రావచ్చు. అలాంటి పునఃస్థిరీకరణ న్యాయబద్ధమైన పద్ధతిలో సమానత్వ ప్రాతిపదికపై అంతర్జాతీయ మానవ హక్కుల చట్టానికి అనుగుణంగా జరగాలి.

## 7. పర్యవేక్షణ, మూల్యాంకనం, తదనంతర కార్యాచరణ

69. తమ భూభాగంలో జరిగే నిర్బంధ తొలగింపులు, ఇతర విధాలైన తొలగింపుల దీర్ఘకాలిక పరిణామాలు, సంఖ్య, స్వభావం నిర్ధారించడానికి పరిమాణాత్మక, గుణాత్మక మూల్యాంకనాలను రాజ్యాలు చురుగ్గా పర్యవేక్షించి నిర్వహించాలి. నేర్చుకున్న పాఠాలనుండి అత్యుత్తమ ఆచరణాసూత్రాలను, సమస్యలు పరిష్కరించే అనుభవాలను అభివృద్ధి చేసే దిశగా ఉపకరించడానికి ప్రజానీకానికి, సంబంధిత అంతర్జాతీయ సంస్థలకు పర్యవేక్షక నివేదికలు, గమనించిన అంశాలు అందుబాటులో ఉంచాలి.

70. నిర్బంధ తొలగింపులను, మార్గదర్శకాలతో, అంతర్జాతీయ మానవహక్కుల చట్టంతో రాజ్యాల అనుగుణ్యతాను పర్యవేక్షించేందుకు, ఈ అంశాలపై దర్యాప్తు చేసేందుకు జాతీయ మానవహక్కుల సంస్థ వంటి ఒక స్వతంత్ర జాతీయ సంస్థకు రాజ్యాలు బాధ్యత ఒప్పగించాలి.

## 8. అంతర్జాతీయ సంస్థల వంటి అంతర్జాతీయ సమూహాల పాత్ర

71. ఆవాస, భూ, ఆస్తి మానవ హక్కుకు మద్దతిచ్చి, కాపాడి, నెరవేర్చే బాధ్యత అంతర్జాతీయ సమూహంపై ఉంది. అంతర్జాతీయ ద్రవ్య, వాణిజ్య, అభివృద్ధి, ఇతర సంబంధిత సంస్థలు, వాటిలో ఓటు హక్కున్న సభ్య, దాతరాజ్యాలతో సహా, అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం, సంబంధిత ప్రమాణాల క్రింద నిర్బంధ తొలగింపులపై నిషేధం ఉన్న విషయాన్ని పూర్తిగా పరిగణనలోకి తీసుకోవాలి.

72. తమ ఆచరణ వల్ల, విధానాల వల్ల జరిగిన నిర్బంధ తొలగింపుల కేసులకోసం అంతర్జాతీయ సంస్థలు ఫిర్యాదు యంత్రాంగాన్ని నెలకొల్పాలి, లేదా అలాంటి యంత్రాంగాన్ని ఆమోదించాలి. ఈ మార్గదర్శకాల్లో నిర్దేశించినట్లుగా బాధితులకు న్యాయమైన నష్ట పరిహారాలు అందించాలి.

73. అంతర్జాతీయ కార్పొరేషన్లు, ఇతర వాణిజ్య సంస్థలు తమ తమ కార్యకలాపాలున్న ప్రాంతాల్లో సముచిత ఆవాస మానవహక్కును, నిర్బంధ తొలగింపులపై నున్న నిషేధాన్ని గౌరవించాలి.

# 9. వ్యాఖ్యానం

74. అభివృద్ధి సంబంధిత తొలగింపులు, విస్థాపనపై ఈ మార్గదర్శకాలు ఇతర అంతర్జాతీయ మానవహక్కులు, శరణార్థులు, క్రిమినల్‌చట్టాలు, మానవతావాద చట్టం, సంబంధిత ప్రమాణాల క్రింద గుర్తించిన హక్కులను, ఏ జాతీయ చట్టమైనా చట్టాలు, ప్రమాణాలకనుగుణంగా ఉండేటట్లుగా గుర్తించిన హక్కులను పరిమితం చేస్తున్నట్టు గానీ, మార్చుతున్నట్టుగానీ, మరేరకంగానైనా హాని చేస్తున్నట్టుగానీ వ్యాఖ్యానించరాదు.

# *Guidelines on Evictions and Displacement...*

The right to adequate housing is an internationally recognized human right, integral to the realization of several other human rights, including the right to live with dignity, and the rights to land, food, work, health, and security of the person and home. Around half the world's population, however, does not enjoy all the entitlements necessary for housing to be considered *adequate.*

Aggravating the dire global housing crisis is the unprecedented rise in forced evictions. In India, large infrastructure development projects, urban renewal and expansion, city "beautification," sports events, and industrial development, are some of the principal factors leading to the eviction of communities from their homes and habitat.

As a result of forced evictions, people are often left homeless and destitute, without means of earning a livelihood and, often with no effective access to legal or other remedies. Forced evictions violate a range of human rights and most severely impact women, children, persons living in poverty, indigenous peoples, minorities and other marginalised groups.

This Handbook provides a summary and the actual text of the *United Nations Basic Principles and Guidelines on Developmentbased Evictions and Displacement*, presented by the UN Special Rapporteur on adequate housing to the UN Human Rights Council in June 2007.

The Guidelines aim to minimise displacement and call for sustainable alternatives, wherever possible. In the event that displacement is inevitable, the Guidelines lay down certain non-negotiable human rights standards that must be respected and upheld in all circumstances.

The Guidelines have multiple uses and are aimed at improving practices and policies of all actors responsible for displacement and rehabilitation; generating awareness among the displaced and those facing threats of displacement as well as civil society groups working on their behalf; establishing standards for adequate rehabilitation; and promoting accountability of both government and non-government agencies.

## *Housing and Land Rights Network:*

Housing and Land Rights Network (HLRN) is an integral part of the Habitat International Coalition, and works for the recognition, defence, promotion, and realisation of the human rights to adequate housing and land, which involves securing a safe and secure place for all individuals and communities, especially marginalised communities, to live in peace and dignity. A particular focus of HLRN's work is on promoting and protecting the equal rights of women to housing, land, property and inheritance. HLRN aims to achieve its goals through advocacy, research, human rights education, and outreach through network building at local, National and International levels. Website: **www.hic-sarp.org / www.hlrn.org**

## *Youth for Unity and Voluntary Action:*

Youth for Unity and Voluntary Action (YUVA), a voluntary development organization, was founded in 1984 to create access and enable process to a gamut of rights and opportunities for the marginalized, within the human rights framework. YUVA's mission is to empower the oppressed and the marginalized by facilitating their organizations and institutions towards building equal partnerships in the development process, and ensuring the fulfillment of the human right to live in security, dignity and peace. Website: **www.yuvaindia.org**

## *Campaign For Housing and Tenurial Rights:*

Campaign for Housing and Tenurial Rights (CHATRI), is a voluntary pressure group, which has been working, for quite some time, with a positive programme on Housing and Tenurial Rights of the People, especially that of the poor. It has been carrying out campaign to increase awareness and consciousness of different sections of society on housing as a basic tenet of human rights. CHATRI publishes pamphlets, organises dharnas, holds meetings, press conferences with a firm goal of building public opinion to protect the interest of the poor people.

సముచిత ఆవాసహక్కు అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మానవహక్కు. గౌరవంగా జీవించేహక్కు, భూమి, ఆహారం, పని, ఆరోగ్యం, వ్యక్తిగత భద్రత, గృహభద్రత వంటి అనేక ఇతర మానవహక్కుల సాధనతోఇదిముడి పడి వుంది. అయినా, సముచితం అనదగిన ఆవాసానికి ఉండవలసిన హక్కులేవిూ ప్రపంచంలో సగం జనాభా అనుభవించట్లేదు.

ప్రపంచ ఆవాస సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తూ మునుపెన్నడూ లేని రీతిలో నిర్బంధ తొలగింపులు పెరిగిపోతున్నాయి. ఇండియాలో, భారీ మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులు, పట్టణ నవీకరణ, విస్తరణ, నగర 'సుందరీకరణ', క్రీడా సందర్భాలు, పారిశ్రామిక అభివృద్ధి సమూహాలను తమ ఇళ్ళ నుండి, ఆవాస ప్రాంతాలనుండి తొలగింపుకు గురిచేస్తున్న ప్రధాన కారణాల్లో కొన్ని.

నిర్బంధ తొలగింపుల కారణంగా తరచుగా ప్రజలు నిరాశ్రయులుగా, నిరుపేదలుగా మిగులుతారు. జీవనోపాధి మార్గాలుండవు. తరచుగా వారికి చట్టపరమైన, ఇతర పరిహార మార్గాలు అందుబాటులో ఉండవు. నిర్బంధ తొలగింపులు అనేక మానవ హక్కులను ఉల్లంఘిస్తాయి. మహిళలు, పిల్లలు, పేదప్రజలు, ఆదివాసులు, అల్పసంఖ్యాక వర్గాలు, ఇతర బలహీన వర్గాలపై వీటి ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంటుంది.

జూన్ 2007లో సముచిత ఆవాసాలపై ఐరాస ప్రత్యేక నివేదకులు ఐరాస మానవ హక్కుల సమితికి సమర్పించిన "అభివృద్ధి సంబంధిత తొలగింపులు, విస్థాపనపై ఐరాస ప్రాథమిక సూత్రాలు, మార్గదర్శకాల" సారాంశం, పూర్తి పాఠం ఈ కరదీపికలో ఉన్నాయి.

విస్థాపనను కనీసమేరకు తగ్గించడం, సాధ్యమైన చోట సుస్థిర ప్రత్యామ్నాయాలను నిర్దేశించడం ఈ మార్గదర్శకాల లక్ష్యం. విస్థాపన అనివార్యమైన చోట, ఎట్టి పరిస్థితుల్లోనైనా గౌరవించవలసిన, చర్చకు ఆస్కారంలేని కొన్ని మానవ హక్కుల ప్రమాణాలను ఈ **మార్గదర్శకాలు** నిర్ణయిస్తాయి.

ఈ మార్గదర్శకాలకు బహుళ ప్రయోజనాలున్నాయి. విస్థాపనకు, పునరావాసానికి బాధ్యులైన వారందరి ఆచరణ, విధానాలను మెరుగుపరచడం, నిర్వాసితుల్లో విస్థాపనకు గురయ్యే ప్రమాదమున్న వారిలో, వారి తరఫున పనిచేసే పౌరసమాజవర్గాల్లో అవగాహన పెంపొందించడం, సముచిత పునరావాసానికి ప్రమాణాలు నెలకొల్పడం, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో జవాబుదారీ తనాన్ని ప్రోత్సహించడం ఈ మార్గదర్శకాల ఉద్దేశ్యం.